తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నారరాజు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
ఆదివారం
06 అక్టోబర్ 2024
సంపుటి : 02
సంచిక : 116
పేజీలు : 12
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

- 9.4కోట్ల రైతుల ఖాతాల్లో రూ.20వేలకోట్లు జమ
- మహారాష్ట్రలో ప్రారంభించిన ప్రధాని మోడీ

ముంబై

ప్రధాని నరేంద్ర మోదీ కిసాన్ సమ్మాన్ నిధి విడుదల చేశారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా వాశింలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నిధుల విడుదలను ప్రారంభించారు. 18వ విడుతలో 9.4కోట్ల మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ.20వేలకోట్లు జమ కానున్నాయి. ఈ సందర్భంగా నమో షెత్కారీ మహాసమ్మాన్ నిధి యోజన సైతం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం -మిగతా 2 లో

## మూసీ బాధితులకు పూర్తి అండా

వారిని అన్ని విధాలుగా ఆదుకుంటాం


- రాజకీయ పబ్బం గడుపుకునే వారిని నమ్మొద్దు
- రెండులక్షలపైన ఉన్న రుణాలు చెల్లిస్తే..2 లక్షలు చెల్లిస్తాం
- పేదల కోసం చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం
- కాకా జయంతి సభలో సిఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్

మూసి నిర్వాసితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వారికి అన్ని విధాలుగా అండగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందన్నారు. ఎవరినీ అనాధలను చేయబోమన్నారు. -మిగతా 2 లో



## వలస కార్మికులపై ఇంత నిర్లక్ష్యమా

- ప్రభుత్వాపై సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిలీ రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్రాల తీరు ఆందోళనకరమని, ఈ విషయంలో తమకు ఇక ఓపిక నశించిందని పేర్కొంది. ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు -మిగతా 2 లో



## నాగార్జునపై క్రిమినల్ కేసు

- చెరువు కబ్జా చేసిన ఎన్ కన్వెన్షన్ నిర్మాణం
- నాగార్జునపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి
- మాదాపూర్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు

హైదరాబాద్,

అక్కినేని నాగార్జున పై మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. తమ్మిడికుంట చెరువు కబ్జాచేసి ఔకన్వెన్షన్ నిర్మించారని పోలీసులకు ఫిర్యాదు అందింది. మాదాపూర్ పోలీసులకు జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి ఫిర్యాదు చేశారు. నాగార్జునపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని భాస్కరరెడ్డి పోలీసులను కోరారు. లీగల్ ఒపీనియన్‌కు పంపించారు -మిగతా 2 లో

## రేవంత్ సహా మంత్రులను వదిలేది లేదు



- పరువు నష్టం దావా వేసి కోర్టుకు ఈడుస్తాం
- రైతులను మోసం చేసి ఆగం పట్టించారు
- మూసీ బాధితులకు నిద్రలేకుండా చేశారు
- కందుకు రైతు ధర్నాలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

రంగారెడ్డి,

దిక్కుమాలిన మాటలు,రోతపుట్టించే మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆయన మంత్రివర్గాన్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా త్వరలోనే పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరులో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి -మిగతా 2 లో




## ముగిసిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు

దాదాపు 61 శాతం పోలింగ్ నమోదు

90 స్థానాల్లో 1,031 మంది పోటీ

చండీగఢ్,

హరియాణా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయం ముగిసింది. రాష్ట్రంలోని మొత్తం 90 స్థానాల్లో 1,031 మంది అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. శనివారం ఉదయం 7 గంటలకు -మిగతా 2 లో



## హైడ్రా కు చట్టబద్ధత

హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

హైదరాబాద్,

హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కు విస్తృత అధికారాలు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు -మిగతా 2 లో

## హర్యానాలో కాంగ్రెస్ హవా

- ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు
- పీపుల్స్ పోల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడి

న్యూఢిల్లీ,

హర్యానాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్ సర్వేలు ప్రకటించాయి. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం.. కాంగ్రెస్- 55, బీజేపీ- 26, ఐఎన్ఎల్డీ 2-3, జేజేపీ 0-1, ఇండిపెండెంట్లు 3-5 స్థానాలు గెలిచే అవకాశం ఉంది. హర్యానాలో మొత్తం 90 -మిగతా 2 లో







## వైభవంగా తిరుమల బ్రహ్మోత్సవాలు

- హంసవాహనంపై వీణాపాణిగా శ్రీవారి దర్శనం
- ఆకట్టుకున్న కళాబృందాల ప్రదర్శనలు

తిరుమల,

శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో రెండోరోజు శనివారం రాత్రి శ్రీమలయప్పస్వామివారు వీణాపాణియై హంస వాహనంపై సరస్వతీమూర్తి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మ వాహనమైన హంస పరమహంసకు ప్రతీక. హంసకు ఒక ప్రత్యేకత ఉంది. అది పాలను, నీళ్లను వేరుచేయగలదు. అంటే -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI : TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# మూసీ బాధితులకు పూర్తి అండ

(మొదటి తరువాయి)

ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు.. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొద్దని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం విమర్శించారు. అలాగే రైతు రుణామఫీ కాని వారు కలెక్టరేట్ల్‌ఓ దరఖాస్తు చేయాలన్నారు. రెండు లక్షలపైగా ఉన్న రుణాల్లో పై మొత్తం చెల్లిస్తే ప్రభుత్వం 2లక్షలు చెల్లిస్తుందని అన్నారు. ఇంత కచ్చితంగా చెబుతున్నా బిఆర్ఎస్, బిజెపిలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు. రైతులు వారిని నమ్ముకుంటే నట్టేట ముంచుతారని గుర్తుంచుకోవాలన్నారు. శనివారం నాడు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మూసీ నిర్వాసితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మూసీ నిర్వాసితులు అధైర్యపడొద్దని.. ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. మూసీ బాధితులకు అండగా ఉన్నట్లు మాట్లాడే వారంతా పేదలకు ఏం చేద్దామో.. వారిని ఎలా ఆదుకుందామో చెప్పాలని కోరారు. ఇళ్లు ఇద్దామా.. డబ్బులు ఇద్దామా.. ప్రభుత్వ స్థలాలు ఇద్దామా.. అని విపక్ష నేతలను సీఎం ప్రశ్నించారు. హైదరాబాద్ నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలని.. ప్రజల మంచి కోసమే ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు. మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదన్నారు. ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు సచివాలయానికి రావాలని.. ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ విషంతో బతుకుతున్న నల్లగొండను ఎలా ఆదుకోవాలో చర్చిద్దామన్నారు. ఇలాగే వదిలేసి మూసీని మూసేద్దామా? అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలను తరలించారని.. కేవలం 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిదే హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ. 1,500 కోట్లు ఉన్నాయని.. అందులోంచి మూసీ బాధితులకు రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. ఈ డబ్బులను మూసీ నిర్వాసితులకు పంచిపెడదా మన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉందని.. అందులోకి 500 ఎకరాలు దానం చేస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని సీఎం అన్నారు. కేటీఆర్‌కు జన్వాడలో 50 ఎకరాల ఫామ్ హౌజ్ ఉందని.. అందులో 25 ఎకరాలు ఇవ్వాలన్నారు. 'ఇవన్నీ దోచుకున్నవే కదా? మీ తాతల నుంచి వచ్చినవి కాదు కదా 2009 నుంచి మీ ఆస్తులు ఎలా పెరుగుతూ వచ్చాయి.' అని కేటీఆర్‌ను సీఎం రేవంత్ ప్రశ్నించారు. రేస్ కోర్సు బయటకు తరలిద్దామని.. అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమీని బయటకు తరలిద్దామన్న సీఎం.. అందులో పేదలకు ఇళ్లు కట్టిద్దామని చెప్పారు. పేదలకు న్యాయం చేయడానికి ఒక కమిటీని వేస్తామని.. అందులో ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా నియమిస్తామన్నారు. పేదల బాధ తనకు తెలుసునని.. ఏ పని చేసినా అడ్డుపడొద్దని రేవంత్ విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రెండు లక్షల వరకు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం పునరుద్ఘాటించారు. రెండు లక్షలపైన రుణం ఉన్న వారికి.. పైన డబ్బులు కడితే మిగతావి ఇస్తామని చెప్పామన్నారు. రుణమాఫీ జరగలేదని కేటీఆర్ దీక్ష చేపట్టారని విమర్శించారు. రెండు లక్షల పైనున్న వాళ్లకు మాత్రమే రుణమాఫీ జరగలేదని సీఎం వివరించారు.

# నాగార్జునపై క్రిమినల్ కేసు

(మొదటి తరువాయి)

మాదాపూర్ పోలీసులు. నాగార్జునకు చెందిన కన్వెన్షన్‌ను ఇటీవలే కూల్చివేసిన విషయం తెలిసిందే. చెరువును కబ్జా చేసి ఔ కన్వెన్షన్ నిర్మించారని హైడ్రా దాన్ని కూల్చివేసింది. తుమ్మిడికుంట చెరువులో 3 ఎకరాల 30 గుంటల భూమిని ఆక్రమించి ఔ కన్వెన్షన్ కట్టారని ఎప్పటి నుంచో ఆరోపణలు ఉన్నాయి. కాగా దాని పై హైడ్రాకు మరోసారి ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులు పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. చెరువు ఆక్రమణకు గురైనట్టు నిర్ధారించి..కూల్చివేతలకు ఆదేశాలు ఇచ్చారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య.. జంబో జేసీబీలతో కన్వెన్షన్‌ను గంటల వ్యవధిలోనే అధికారులు కూల్చివేశారు. కాగా దీని పై నాగార్జున స్పందిస్తూ.. ఆ భూమి పట్టా భూమి అని.. ఒక్క అంగుళం ట్యాంక్ ఎ÷-లాన్ కూడా ఆక్రమణకు గురికాలేదన్నారు.. ప్రైవేట్ స్థలంలో నిర్మించిన భవనమిదని.. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేసినట్లు నాగార్జున తెలిపారు. తాజాగా ఇప్పుడు మరోసారి నాగ్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు కసిరెడ్డి భాస్కరరెడ్డి. మరి దీని పై నాగార్జున ఎలా స్పందిస్తారో చూడలి. మరోవైపు మంత్రి కొండా సురేఖ సమంత, అక్కినేని ఫ్యామిలీ పై కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. దాంతో కొండా సురేఖ పై నాగ్ లీగల్ యాక్షన్ కు సిద్ధమయ్యారు.

# రేవంత్ సహా మంత్రులను వదిలేది లేదు

(మొదటి తరువాయి)

ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. దిక్కుమాలిన నోటలు, రోత పుట్టించే మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని విడిచిపెట్టం. నీ గబ్బు మాటలకు నీ మంత్రుల చెడ్డ మాటలకు సమాధానం చెబుతాం.ఇక నుంచి వదిలిపెట్టం. నాపై ఆరోపణలు చేసిన మంత్రిపై ఆల్రెడీ పరువు నష్టం దావా వేశాను. ముఖ్యమంత్రి మీద కూడా తొందర్లనే వేస్తా.. అడ్డగోలుగా మాట్లాడిన మంత్రిగారిని విడిపెట్టను.. క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టను. అటు క్రిమినల్, ఇటు సివిల్ డిఫమేషన్ రెండు సూట్లు వేస్తాను.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు. తప్పే చేయనుప్పుడు ఎవని అయ్యకు కూడా భయపడం. ఏం చేసుకుంటవో చేస్కో అని మోదీకే చెప్పినం. ఈ చిట్టి నాయుడు ఎంత మనకు.. అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయిండు. ఇక ఆగుతలేడు. పెద్దోని అయిపోయానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు అని కేటీఆర్ మండిపడ్డారు. సబితక్క ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయట. మరి అవి ఎక్కడున్నాయో చెబితే మేమే కూలగొడుతాం. సబితక్క బిడ్డకు కూడా ఉందట. అది కూడా చూపిస్తే కూలగొడుతాం. మాట్లాడితే కూలగొడుతా అంటున్నావ్.. అది నీ ఇష్టం. రేవంత్ రెడ్డి నీ కళ్లు చల్లబడుతాయి అనుకుంటే.. మావి కూలగొట్టి అక్కడికి ఆపేయ్. పేదవాళ్లవి మాత్రం కూలగొట్టకు.. వారి ఇండ్లను ముట్టుకోవడం బంద్ చేయ్. ఇవాళ రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక దిక్కేమో రైతు గోస.. హైదరాబాద్ పోతే మూసీ బాధితుల రోదన. మూసీ పరివాహక ప్రాంతంలో 50 ఏండ్ల నుంచి ఇల్లు కట్టుకుంటే ఆక్రమణదారులు, కబ్జాదారులు అంటున్నాడు రేవంత్ రెడ్డి. మీ కాంగ్రెస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్లు చేసే.. ఇన్ని రోజులు పైసలు దొబ్బితింటివి. ఇప్పుడేమో కబ్జాకోరులు అని మాట్లాడుతున్నావు. నీకు చిత్తశుద్ధి ఉంటే.. కొడంగల్‌లోని రెడ్డి కుంటలో నీ సొంత ఇల్లు ఉంది.. దమ్ముంటే దాన్ని కూలగొట్టి.. పేదోళ్ల వద్దకు రా అని సవాల్ చేస్తున్నా. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న మీ అన్న తిరుపతి రెడ్డి ఇల్లు కూలగొట్టు. అప్పటికీ కడుపు మంట చల్లారకంటే మావి కూలగొట్టు.. కానీ పేదల ఇండ్ల వద్దకు రావొద్దని కేటీఆర్ చెప్పారు. నీకు పైసలు, కమిషన్లు కావాలి. రాహుల్ గాంధీకి పంపాలి.. కుర్చీ కాపాడుకోవాలి. నీ బాధ అర్థమవుతుంది. నీకు అంత పైసల పిచ్చి ఉంటే.. నాలుగు కోట్ల మందిమి చందాలు వేసుకునే నీ ముఖాన కొడుతాం. కానీ పేదల ఇండ్లు కూలగొట్టకు.. చందా పైసలను తీసుకెళ్లి ఢిల్లీకి కప్పం కట్టి.. ముఖ్యమంత్రి పదవి కాపాడుకో అని కేటీఆర్ సూచించారు. ఇకపోతే మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లోనే ఉందని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా పని చేయడం లేదు.. రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా వ్యవహరిస్తున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం ఈ పది నెలల్లో కొత్తగా సాధించింది ఏం లేదు.. కానీ రెండు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ కోసం లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెడుతా అంటుండు. రైతుబంధు, ఆసరా పెన్షన్లు, రుణమాఫీకి పైసల్లేవట. కానీ లక్షా 50 వేల కోట్లు మూసీలో పోస్తాడట. ఎందుకో తెలుసా..? రైతుబంధు, పెన్షన్లు, తులం బంగారం ఇస్తే మీరు కమిషన్ ఇవ్వరు. కానీ అదే మూసీలో 30 వేల కోట్లు దొబ్బి ఢిల్లీకి మూటలు పంపాలి. అందుకు మూసీ పథకం పెట్టిండు. కేసీఆర్ కాళేశ్వరం కట్టిండు, పాలమూరు 90 శాతం కట్టిండు. నీళ్లు ఇచ్చేందుకు కట్టిండు. మరి మూసీతో ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇస్తావు?? సమాధనం ఉందా..? అంటే లేదు. కమిషన్లు దొబ్బేందుకు ఎ÷-లాన్ చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. ఆయనకు కమిషన్ల పిచ్చి పట్టింది. పేదవాళ్లకు సంక్షేమ పథకాలు అమలు చేస్తే పైసలు రావు.. కాబట్టి మూసీ పేరు మీద బ్యూటిఫికేషన్ కాకుండా లూటిఫికేషన్ చేస్తే కాంగ్రెసోళ్లకు డబ్బులు పంపి.. కుర్చీని కాపాడుకునేందుకు రేవంత్ రెడ్డి యత్నిస్తున్నాడని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో 14 వేల ఎకరాలు ఫార్మా సిటీకి సేకరించాం. ఇదే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోదండ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, రేవంత్ రెడ్డి ఊరురు తిరిగి చెప్పిండ్రు.. బస్సు యాత్రలు పెట్టి చెప్పిండ్రు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు చేసి తిరిగి రైతులకు భూములు ఇస్తామన్నారు.

# హర్యానాలో కాంగ్రెస్ హవా

(మొదటి తరువాయి)

మంచిని, చెడును గ్రహించగలిగిన అపురూపమైన శక్తిగలదని అర్థం. అందుకే ఉపనిషత్తులు హంసను పరమేశ్వరునిగా అభివర్ణిస్తున్నాయి. శ్రీవారు హంస వాహనాన్ని అధిరోహించి దర్శనమివ్వడం ద్వారా అహంభావాన్ని తొలగించి దాసోహభావాన్ని(శరణాగతి) కలిగిస్తాడని భక్తుల విశ్వాసం. మాడ వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో దర్శించుకున్నారు. హంస వాహనసేవలో శ్రీ మలయప్పస్వామివారు జ్ఞానమూర్తిగా ప్రకాశిస్తాడు. ఐతిహ్యానుసారం బ్రహ్మ వాహనమైన హంస జ్ఞానానికి ప్రతీక.అందుకే ఉపనిషత్తులు పరమాత్మతో సంయోగం చెందిన మహనీయులను పరమహంసగా అభివర్ణిస్తున్నాయి. శ్రీవారు భక్తులలో అహంభావాన్ని తొలగించి జ్ఞానసిద్ధి, బ్రహ్మపద ప్రాప్తి కలిగించేందుకే హంస వాహనాన్ని అధిరోహిస్తాడని పురాణాలు ఘోషిస్తున్నాయి.వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె.శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన శనివారం రాత్రి హంస వాహన సేవలో టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళా బృందాల ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందం కలిగించాయి. ఐదు రాష్ట్రాలకు చెందిన కళాకారులు 18 కళాబృందాలు 511 మంది కళాకారులు ప్రదర్శన లిచ్చారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల విద్యార్థులచే భరతనాట్యం, మహారాష్ట్ర కు చెందిన గీతా బృందం కథక్ నృత్యం ప్రదర్శించారు. కర్నాటకకు చెందిన డాక్టర్ రక్షాకార్తిక్ దీప నృత్యం కనువిందు చేసింది. పంజాబ్ రాష్ట్రానికి చెందిన అజయ్ బృందం తప్ప నృత్యంతోను, బెంగళూరుకు చెందిన సుజేంద్ర బాబు బృందం దశావతారం రూపకంతోను అలరించారు.

# కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

(మొదటి తరువాయి)

ఏటా రూ.6వేల చొప్పున మూడు విడుతల్లో కిసాన్ సమ్మాన్ నిధిని నేరుగా రైతుల ఖాతాల్లో సమ చేస్తున్న విషయం తెలిసిందే. తొలి విడుతలో ఏప్రిల్ జూలై మధ్య.. రెండో విడుతలో ఆగస్టు- నవంబర్.. మూడో విడుతలో డిసెంబర్-మార్చి మధ్య కేంద్రం సాయాన్ని రైతులకు అందిస్తున్నది. ఇక ఇప్పటి వరకు రూ.3.45 లక్షల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది. కిసాన్ నిధులు సమ కాని రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని.. ఇందు కోసం అధికారిక వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కేంద్ర సూచించింది. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, రాజీవ్ రంజన్ సింగ్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్, మంత్రి సంజయ్ రాథోడ్ పాల్గొన్నారు. వెబ్‌కాస్ట్ ద్వారా దేశ వ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన కేంద్రాలు (కెవికెలు), 1 లక్షకు పైగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్‌లతో సహా దాదాపు 2.5 కోట్ల మంది రైతులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. పీఎం కిసాన్ నిధుల విడుదల రోజును.. పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్‌గా జరుపుకుంటూ వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

# వలస కార్మికులపై ఇంత నిర్లక్ష్యమా

(మొదటి తరువాయి)

చోటులేదని మరోసారి స్పష్టంగా చెబుతు న్నాం. ఇక మాకు ఓపిక నశించింది. మా ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఈ వ్యవహారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. కొవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని.. సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా.. ఈ-శ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అయితే, ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ పక్రియను పూర్తి చేయగా.. మిగతా రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.

# ముగిసిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు

(మొదటి తరువాయి)

ఓటింగ్ పక్రియ ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటల నాటికి దాదాపు 61 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం. ఈ నెల 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 68 శాతం ఓటింగ్ నమోదైంది. పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న భాజపా.. హ్యాట్రిక్ కొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే.. దీర్ఘకాలంగా అధికారంలో ఉండటంతో ప్రజల్లో పెరిగిన వ్యతిరేకతతోపాటు కుల సమీకరణాలు ఆ పార్టీకి ఈసారి ప్రతికూలంగా మారే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జాట్‌లు, ఎస్సీల మద్దతుతో కాంగ్రెస్‌లో జోష్ నెలకొంది. ఆ రెండు వర్గాలూ ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి భూపీందర్‌సింగ్ హుడా నేతృత్వంలోని హస్తం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. పారిస్ ఒలింపిక్స్ డబుల్ పతకాలు సాధించిన స్టార్ షూటర్ మను బాకర్, హరియాణా ముఖ్యమంత్రి, భాజపా అభ్యర్థి నాయబ్ సింగ్ సైనీ, కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, కృషణ్ పాల్ గుర్జార్, గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్, మాజీ రెజ్లర్, కాంగ్రెస్ అభ్యర్థి వినేశ్ ఫొగాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి దుశ్యంత్ చౌటాలా, భారత సంపన్న మహిళ, స్వతంత్ర అభ్యర్థి సావిత్రి జిందాల్ తదితర ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.

# హర్యానాలో కాంగ్రెస్ హవా

(మొదటి తరువాయి)

అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అధికారం చేపట్టాలంటే 46 సీట్లు కైవసం చేసుకోవాలి. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యంలో ఉన్నట్లు పీపుల్స్ పల్స్ ప్రకటించింది. తన ప్రత్యర్థి బీజేపీపై 7 నుంచి 8 శాతం ఓట్ల ఆధిక్యత ప్రదర్శించే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసింది. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం.. హర్యానాలో కాంగ్రెస్ పార్టీకి 45 శాతం, బీజేపీకి 38 శాతం, ఐఎన్ఎల్డీ-బీఎస్పీ కూటమికి 5.2 శాతం, ఆప్ పార్టీకి 1 శాతం, జేజేపీకి 1 శాతం లోపు, ఇతరులకు 10 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది. సీఎం ఎవరైతే బాగుంటుందన్న అంశంపైనా ప్రజలు తమ అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు. కాంగ్రెస్ వైపే మొగ్గు చూపారు. సీఎల్పీ లీడర్ భూపీందర్ సింగ్ హూడాకు 39 శాతం, సిట్టింగ్ సీఎం నయాబ్ సింగ్ సైనీకి 28 శాతం, కాంగ్రెస్ ఎంపీ కుమారీ సెల్జాకు 10 శాతం, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు 6 శాతం మంది ఈ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి కావాలని మద్దతిస్తున్నారని పీపుల్స్‌పల్స్ పేర్కొంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ఉంటుందని పీపుల్స్ పల్స్ సర్వే పేర్కొంది. ప్రాంతీయ పార్టీలు ఇండియన్ నేషనల్ లోక్‌దళ్, జననాయక్ జనతా పార్టీలు బలహీనపడ్డాయని సర్వే నివేదికలో పేర్కొంది. ఈ ఎన్నికల్లో స్థానిక అంశాలు ప్రభావితం చేశాయని అంచనా వేసింది. స్థానిక ఎమ్మెల్యే పనితీరు, మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల ఆధారంగా ప్రజలు ఓటు వేశారని పీపుల్స్ పల్స్ తెలిపింది. ఓటర్లు జాతీయ అంశాలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో ప్రధాని మోదీ ప్రభావం ఈ ఎన్నికల్లో కనిపించలేదు. వీటికి తోడు.. నిరుద్యోగం, అగ్నీవీర్ పథకం, రైతు సమస్యలు, ధరల పెరుగుదల.. హర్యానాలో ప్రధాన సమస్యలుగా ఉన్నాయి.

# హైడ్రా కు చట్టబద్ధత

(మొదటి తరువాయి)

శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది.జీహెచ్ఎంసీ చట్టంలో కొత్తగా 374(బీ) సెక్షన్‌ను చేర్చుతూ ఆర్డినెన్స్ జారీ అయింది. జలాశయాలు, రోడ్లు, పార్కులు, ఇతర ఆస్తులు కాపాడే బాధ్యత అప్పగించారు. అధికారి లేదా ఏజెన్సీకి అప్పగించే అధికారం ప్రభుత్వానికి కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ అయింది.

# ఖబడ్దార్ హరీష్ రావు...!

**-సీఎం రేవంత్ రెడ్డి గురించి ప్రజలకు తప్పుడు ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోం..**
**-టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** ప్రజలకు మాయ మాటలు చెబుతూ సీఎం రేవంత్ రెడ్డి గురించి ప్రజలకు తప్పుడు ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోమని టీపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం పాలకుర్తిలో హరీష్ రావు మాట్లాడుతూ దేవుళ్ల పై ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి మొనగాడు కాదు మోసగాడు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసిన హరీష్ రావు పై వెంకట రమేష్ మండిపడ్డారు. రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానంటూ మాట తప్పింది హరీష్ రావు కాదా అని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలను రెచ్చగొడుతూ ఎంతోమంది చావులకు కారణమైన హరీష్ రావు నేడు అదే ధోరణిలో వ్యవహరిస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూలుస్తూన్నారంటూ ప్రజలకు తప్పుడు సమాచారం అందిస్తూ రెచ్చగొట్టడం ద్వారా హరీష్ రావు రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారన్నారు. హరీష్ రావు పేద ప్రజల జీవితాలతో ఆడుకోవడం మంచిది కాదన్నారు. హరీష్ రావుకు వారి ఉసురు తగలడం ఖాయమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని హైడ్రా, మూసి ప్రక్షాళన విషయంలో ప్రజా ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి పేద ప్రజలు సహకరించాలని వెంకట రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు.

## కాకాకు నిమ్మాని శేఖర్ రావు ఘన నివాళులు





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** అణగారిన వర్గాల ప్రతినిధి, అట్టడుగు పేదల పెన్నిధి, జాతీయ స్థాయి పదవులకు వన్నె తెచ్చిన తెలంగాణ ముద్దుబిడ్డ స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా)95వ జయంతి సందర్భంగా శనివారం హైదరాబాద్ ట్యాంక్ బండ్ నందు గల ఆయన విగ్రహానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు వారి కుమారులు గడ్డం వినోద్,వివేక్,వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి,కేఆర్ నాగరాజు లతో కలిసి టిపిసి లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శేఖర్ రావు మాట్లాడుతూ 70 ఏండ్ల కార్మిక ప్రస్థాన ప్రయాణంలో,ఐదు దశాబ్దాల రాజకీయ జీవిత గమనంలో కాకా చెరగని ముద్రనే వేసుకున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు,తదితరులు ఉన్నారు.

## బైరి శ్రీనివాస్ భౌతికదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రేటర్ వరంగల్ 47వ డివిజన్ భవాని నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు బైరి శ్రీనివాస్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నూతన రోడ్డును ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వెంటనే సమ్యసపై స్పందించి ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 15 లక్షలు మంజూరు చేయించి ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎండి నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, బోయిని వెంకటేష్, బలరాం, పత్తి శ్రీనివాస్, శ్రీనివాస రావు, షేక్ అహ్మద్, అజయ్, పాండు, మహేష్, కాలీమ్, రహీమ్, రహిమాన్, వహీద్, ఆజాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కెవిపిఎస్ జెండా ఆవిష్కరించిన పోడేటి దయాకర్



**తరంగాలు/పర్వతగిరి:** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ సంఘం పతాకాన్ని పర్వతగిరి మండల కేంద్రంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్,ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1998 అక్టోబర్ రెండున ఆత్మగౌరవం, సమానత్వం,కులం నిర్మూలన,లక్ష్యాలతో సంఘం ఏర్పడిందన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అక్టోబర్ 2 నుండి 7 వరకు వారోత్సవాలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చిందన్నారు. గడచిన 26 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో దళితులు ఎదుర్కొంటున్న అసమానతలు,దాడులు, దౌర్జన్యాలు,కులాంతర మతాంతర వివాహ దంపతులపై హత్యలు, దౌర్జన్యాలపై నిరంతరం కెవిపిఎస్ పోరాడుతున్నదని, ప్రజలు ఉద్యమాలలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధన,గ్రామాల్లో దళితులకు రెండు ఎకరాల స్మశాన స్థలం కేటాయించడం,కరెంటు బిల్లు 200 యూనిట్లు ఉచిత కరెంటు సాధించిందన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ 1989 సాధించిందన్నారు. కులాంతర,మతాంతర వివాహ జంటలకు 10 లక్షల నగదు కెవిపిఎస్ సాధించిన విజయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి యాకూబ్ మునిగే కుమార్ స్వామి,దుబ్బెర సురేందర్, సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి గుట్ట చుట్టు గిరిప్రదక్షిణ



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:** మండల కేంద్రంలోని ఎంతో ప్రసిద్ధిగాంచినలక్ష్మీనరసింహస్వామి గుట్ట చుట్టూ వివిధ గ్రామాలకు చెందిన భక్తులు గిరి ప్రదక్షిణ చేపట్టారు ఈ సందర్భంగా వారు పడమర కొండపై శ్రీలక్ష్మీనరసింహస్వామి సతీసమేతుడై వెలసియున్నాడు. కాగా గత కొద్ది నెలలుగా మండల కేంద్రానికి చెందినమైసూర్ దత్తపీఠం భక్తుడు పల్లా సుధాకర్ స్వాతీ నక్షత్రం రోజున గిరి ప్రదక్షణకార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నాడు. ప్రతి నెల వచ్చేటువంటి స్వాతి నక్షత్రం రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు,ఈ కార్యక్రమానికి విచ్చేసే భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు ఆయన తెలిపారు ఆదరణ నోచుకోకపోవడం వలన లక్ష్మి నరసింహ స్వామి గుట్ట అభివృద్ధి చెందడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం గ్రహించి అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతున్నారుపాల్గొన్న భక్తులు పళ్ళ సుధాకర్ చిటిమల్ల కృష్ణమూర్తి శ్రవణ్ కుమార్ జ్యోతి యాకయ్య సోమేశ్వర్ నరసయ్య డాక్టర్ సోమయ్య రమేష్ పూర్ణచందర్ దొడ్డరాజు శ్రీనివాస్ శివ హరిశంకర్ ధర్మయ్య. విజయ్. చందా సతీష్ మహేశ్వరులు కుల రాజు నర్సింగం నాగరాజు పాల్గొన్నారు.

## వరంగల్ కార్పొరేషన్ బల్దియా ప్రజారోగ్యా విభాగంలో మార్పులు



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** జిడబ్ల్యూఎంసీ ముఖ్య ఆరోగ్యాధికారిగా (ఛీఫ్ మెడికల్ ఆఫీసర్) గా డాక్టర్ రాజా రెడ్డి శుక్రవారం భాధ్యతలు చేపట్టారు. బల్దియా పరిధిలో 66 డివిజన్లు గా విస్తరించడంతో ఇద్దరు మెడికల్ అధికారులను ప్రభుత్వం నియమించినట్లు ఉన్నత అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం సీఎంఓహ్ గా పనిచేస్తున్న డాక్టర్ మల్లం రాజేష్ వైద్య విద్య లో జూనియర్ కావడంతో ఎంహెచ్ఓ గా కొనసాగిస్తూ రాజారెడ్డి ని సీఎంఓహ్ గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ ఆటో యూనియన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి రేపూడి కిషోర్ కె.ఏలెందర్ కొర్లపాటి రవీందర్ ఒరుగంటి ప్రవీణ్ కందగట్ల రాజేందర్ రమేష్ మూర్తి తదితరులు డాక్టర్ రాజా రెడీ ని శాలువా తో సత్కరించి పుష్ప గుచ్ఛం సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా వెంకటస్వామి (కాకా) 85వ జయంతి వేడుకలు

**-ఖమ్మం జిల్లా మాలమహానాడు అధ్వర్యంలో గడ్డం వెంకటస్వామి 85 వ జయంతి**



**తరంగాలు/ఖమ్మం టౌన్/** స్వాతంత్ర్య సమరయోధుడు, కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) 85 వ జయంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఖమ్మం నగరం రేవతి సెంటర్ లో ఆ మహానాయకుడికి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడిగా, సింగరేణి బాంధవుడిగా, కార్మిక పక్షపాతిగా వెంకటస్వామి ఎనలేని సేవలు అందించారని దామళ్ల సత్యం ఆయన సేవలు కొనియాడి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా కన్వీనర్ దామళ్ళ సత్యం, ప్రెసిడెంట్ పెరం మల్లయ్య , అధికారప్రతినిధి గొట్టెముక్కల శ్రీను,మహిళా అధ్యక్షురాలు కొమరబత్తిన కాంతమ్మ, రాజు వెంకట్, రాములు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యరధి డిగ్రీ కాలేజీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భాగ్యరధి డిగ్రీ కాలేజీ విద్యార్థినులు సంప్రదాయ లంగా ఓణిలో అందంగా అలంకరించుకొని బతుకమ్మ వేడుకలను కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు. వారు పూలకోనల చుట్టూ ఆడుతూ, జానపద గీతాలను పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. కళాశాల ప్రాంగణం వర్ణరంజితంగా ఉత్తేజకరంగా కనిపించింది. ఈ కార్యక్రమానికి అకాడమిక్ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ చల్లా గోవింద రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇతర అధ్యాపకులు విద్యార్థులు కూడా ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.

## బాచుపల్లి బిజెపి పార్టీలో భారీ చేరికలు కార్యవర్గ విస్తరణ



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి బిజెపి పార్టీ అధ్యక్షుడు ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో బాచుపల్లి బిజెపి పార్టీ కార్యవర్గాన్ని విస్తరించడం జరిగింది. పార్టీలో కొత్తగా చేరినటువంటి వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. బాచుపల్లి కమిటీలో ఉపాధ్యక్షులుగా నారాయణమూర్తి, సెక్రెటరీగా హరిత, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా పావని, జనరల్ సెక్రెటరీ గా స్వాతి,16 వ అధ్యక్షుడుగా హనుమయ్య, ఉపాధ్యక్షుడిగా అశోక్, సెక్రటరీగా రాజు, బీజేవైఎం ఉపాధ్యక్షుడిగా చరణ్, జనరల్ సెక్రెటరీగా జయసింహారెడ్డి, సెక్రటరీలుగా అవినాష్,కిషోర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా ప్రహ్లాద్, వర్మ డాక్టర్స్ సెల్ కన్వీనర్ గా పద్మ రవికుమార్ లు కమిటీలలో చేరారు. అదేవిధంగా పలువురు సభ్యులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి 1 వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రధాన కార్యదర్శి శివప్రసాద్,ఉపాధ్యక్షులు రెపన్ కాశి, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు గజ్జల సంతోష్, ఓబిసి మోర్చా అధ్యక్షుడు ఉదయ్ కిరణ్, బీజేవైఎం అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సురేష్, బిజెపి సీనియర్ నాయకులు సాయి కృష్ణారెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, నిజాంపేట్ బీజేవైఎం అధ్యక్షుడు నరసింహారెడ్డి, యాపిల్ వెల్నెస్ సెంటర్ నాయుడు తదితరులు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాచుపల్లి అధ్యక్షుడు ప్రసాద్ రాజు గారు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ అందరూ కూడా పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని, బాధ్యత గా పని చేయాలని కోరడం జరిగింది.

# అంతిమయాత్రలో పాల్గొన్న అరూరి





**తరంగాలు ప్రతినిధి /జఫర్గడ్:** స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం జఫర్గడ్ మండలం ఉప్పుగల్ గ్రామానికి చెందిన కస్తూరి రవీందర్ గుండెపోటుతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ రవీందర్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. విరి వెంట పులి రాజు గౌడ్, గాదెపాక చిరంజీవి,కర్ర జపాల్ రెడ్డి, బేతి మహిపాల్ రెడ్డి, సొంటే రాజిరెడ్డి,పెండ్యాల సమ్మయ్య,నాయిని నరేష్, గడ్డం రాజు,బైరి పవన్, తదితరులు ఉన్నారు.

# కుటుంబ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా**






**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** వరంగల్ జిల్లాలో జరుగుతున్న కుటుంబ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లాలో కుటుంబ డిజిటల్ సర్వే నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దుగ్గొండి మండలం మధిర మందపల్లి గ్రామంలో కుటుంబ సర్వే నిర్వహణను పరిశీలించి, అధికారులకు, సిబ్బందికి తగు సలహాలు, సూచలు ఇచ్చారు.కుటుంబ సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని దుగ్గొండి తాసిల్దార్ రవిచంద్ర రెడ్డికి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెక్కల అరుంధతి,ఎంపీఓ శ్రీధర్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో టేకులసోమారం చెరువును నింపాలి

**-సీపీఎం డిమాండ్**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకులసోమారం గ్రామంపై భాగాన వెళ్లనున్న కాళేశ్వరం కాల్వకు తూమును ఏర్పాటు చేసి టేకుల సోమవారం గ్రామ చెరువును గోదావరి జిల్లాలతో నింపి ప్రజలకు మూసి మురికి కాలుష్యం నుండి విముక్తి కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డిలుఅన్నారు.శనివారం గ్రామంలో జరిగిన సిపిఎం గ్రామ శాఖ మహాసభలో ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ టేకుల సోమారం గ్రామ పైభాగం నుండి వెళ్లనున్న కాళేశ్వరం బస్వాపూర్ ప్రాజెక్టుకు చెందిన కాల్వ వెళ్తుందని ఈ కాల్వకు తూమును ఏర్పాటు చేసి టేకుల సోమారం గ్రామంలో ఉన్న చెరువులోకి నీటిని తీసుకొచ్చి నింపాలని డిమాండ్ చేశారు అదేవిధంగా చెరువు అభివృద్ధి కోసం ప్రభుత్వం తగిన నిధులనుకేటాయించాలని చెరువు వద్దకు వెళ్లే మట్టి రోడ్డును మెటల్ రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు.గ్రామంలో అర్హులైన అన్ని కుటుంబాలకు రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని నూతన పెన్షన్లను ఇచ్చి పేదలనుఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభకు సిపిఎం సీనియర్ నాయకులు రేఖల లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా నాయకులు దండెం నర్సిరెడ్డి సిపిఎం శాఖ కార్యదర్శి చేగోరినగేష్ నాయకులు శంకరయ్య గోపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.10 నాణాలు చలామణిలోనే ఉన్నాయి






**-ఎస్బీఐ జిఎం ప్రకాష్ చంద్ర భరోరు...**

**తరంగాలు ప్రతినిధి /వరంగల్:** పది రూపాయల నాణాలు చలామణిలోనే ఉన్నాయని ఈ విషయంలో వస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మరాదని భారతీయ స్టేట్ బ్యాంక్ జనరల్ మేనేజర్ (నెట్వర్క్) ప్రకాష్ చంద్ర బరోర్ అన్నారు. శనివారం వరంగల్ రోడ్ లోని భారతీయ స్టేట్ బ్యాంక్ ప్రధాన శాఖలో పది రూపాయల నాణాల చలామణిపై బ్యాంక్ డీజీఎం గన్ షామ్ సోలంకి అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో జిఎం ప్రకాష్ చంద్ర బరోర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ తయారుచేసిన పది రూపాయల నాణాలు చలామణిలో ఉన్నప్పటికీ కొందరు ప్రజల్లో తప్పుడు ప్రచారంతో అయోమయం సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తారు.భారతీయ కరెన్సీ కి చెందిన అన్ని రూపాయలు,నాణేలు చెల్లుబాటులో ఉన్నాయి.అయినప్పటికీ రూ.10 నాణాలు చెల్లుబాటు కావడం లేదంటూ దేశంలో చిన్న వ్యాపారులు విస్తృత దుష్ప్రచారం జరగడం బాధాకరం అన్నారు. ముఖ్యంగా గ్రామీణ,పట్టణ స్థాయి చిన్న వ్యాపారులు 10 రూపాయల నాణెం చలామణి అవడం లేదని దుష్ప్రచారాన్ని నమ్ముతుండడంతో పరిస్థితి ఇలా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పది రూపాయల నాణెం చెల్లుబాటులేవని ఎవరైనా దుష్ప్రచారం చేస్తే భారతీయ రిజర్వ్ బ్యాంకును అవమానించినట్లుగా అగోరపరిచినట్లుగా భావించాల్సి వస్తుందని విషయాన్ని ప్రతి దేశ పౌరులు గుర్తించాలని కోరారు.పది రూపాయల నాణాలు తమ రోజువారి వ్యాపారం కార్యకలాపాల్లో సజావుగా వినియోగించుకోవచ్చుని, చిన్న వ్యాపారాలు,పేద,దిగు మధ్యతరగతి వర్గాల రోజువారి కార్యక్రమాల్లో పది రూపాయల కీలకమైంది అన్నారు. పది రూపాయలు నాణెం చలామణిలో ఉందనే విషయాన్ని గ్రామీణ స్థాయి నుంచి నగర స్థాయి వరకు చిన్న మధ్యతరగతి వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు గుర్తించుకొని చలమని చేసుకోవాలని ఎస్బిఐ జిఎం ప్రకాష్ చంద్ర భారోర్ ప్రజలను కోరారు.ప్రజలకు అవసరమైన పది రూపాయల నాణేలు సమీప భారతీయ స్టేట్ బ్యాంకులో పొందవచ్చని జిఎం ప్రకాష్ చంద్ర బరూర్ సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ స్టేట్ బ్యాంక్ జిఎం (నెట్వర్క్ వన్)-రవికుమార్ వర్మ, వరంగల్ ప్రధాని శాఖ మేనేజర్ డిఎస్ నరేంద్ర కుమార్, ఏజీఎంఎస్ జి.శంకర్, అబ్దుల్ రెహమాన్, వరంగల్ సర్కిల్ అభివృద్ధి అధికారి జితేంద్ర కుమార్ శర్మ,బ్యాంక్ అధికారులు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

# వికలాంగుడి కుటుంబానికి సరుకులు అందజేత

**- శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**



**కుత్బుల్లాపూర్ తరంగాలు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం రాజీవ్ గృహకల్ప లో 34వ బ్లాక్ లో నివాసముండే ఎం. శ్రీకాంత్ అనే వికలాంగుడి యొక్క కుటుంబం చాలా కష్టంలో ఉందని తెలుసుకొని మానవతా దృక్పథంతో సోషల్ మీడియాలో చూసి ఆ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్.ఈ సందర్భంగా కార్మిక నాయకుడు రవిసింగ్ మాట్లాడుతూ... కార్మికులకే కాకుండా పేద కుటుంబాలకు వికలాంగులకు చేయూతనిచ్చేందుకు నా వంతు నేను కృషి చేస్తానని అలాగే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఇలాంటి పేద కుటుంబాలను ఆదుకోవాలని అలాగే ప్రతి ఒక్కరు మీ వంతు మీరు కృషి చేసి సహృదయంతో ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# వైభవంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన

**-దుర్గామాతను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి..**





**తరంగాలు/ నల్లబెల్లి:** నల్లబెల్లి మండలంలోని ఆర్వయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నూతంగా నిర్మించిన దుర్గామాత అమ్మవారి ఆలయంలో శనివారం అంగరంగ వైభవంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై దుర్గామాతను దర్శించుకుని,ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చార్ల శివారెడ్డి,మాలోతు రమేష్ మాలోత్ చరణ్ సింగ్, కార్యకర్తలు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే నరేందర్ కు కాశిబుగ్గ దసరా ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** వరంగల్ కాశీబుగ్గ ప్రాంతంలోని జరిగే బతుకమ్మ దసరా ఉత్సవాలు పురస్కరించుకొని కాశీబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు ధూపం సంపత్ కన్వీనర్ బయ్యా స్వామి ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి దసరా ఉత్సవాలకు ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్, గొరంటాల మనోహర్,గుండ్లపల్లి రాజ్ కుమార్,వేముల నాగరాజ్ సిలువేరు థామస్ నూలుక సురేష్ సిలువేరు పవన్,ఓం ప్రకాష్ కొలారియా,క్యాతం రంజిత్ కిశోర్,కార్తీక్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబి తండా లో మండల కాంగ్రెస్ నాయకుల పర్యటన



**తరంగాలు/పర్వతగిరి:** పర్వతగిరి మండలం లోని ఏబి తండాలో శనివారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పర్యటించారు.చుట్టుపక్కల తండా లకు రోడ్ల మరమ్మతులు కొత్త సీసీ రోడ్లు ఎక్కడెక్కడ వేయాలో అడిగి తెలుసుకున్నారు.రెండు మూడు రోజుల్లో వర్ధన్నపేట ఎంయల్ఏ కే ఆర్ నాగరాజుతో మాట్లాడి సమస్యలు వివరిస్తా అని అన్నారు.అతి తొందరలోనే పనులు మొదలయ్యేలా కృషి చేస్తానని తండా వాసులకు చెప్పారు.రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజా పాలన అందించే దిశగా అడుగులు వేస్తామని ప్రతిపక్షాల కుట్ర పూరిత విమర్శలకు తిప్పి కొడతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో సోమారం మాజీ ఎంపీటీసీ ఎస్కే మహ్మద్ అలీ,తండా అధ్యక్షులు మాలోత్ రవి,మాలోత్ శ్రీనివాస్,రాజేందర్,తండా నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ గా వెంకట్ రెడ్డి నియామకం



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్ గా గాంతి వెంకట్ రెడ్డి ని జిల్లా కన్వీనర్ గుగులోతు లక్ష్మణ్ నాయక్ మరియు మండల పార్టీ అధ్యక్షుడు నరసింహా రెడ్డిని నియమించడం జరిగింది.

తరంగాలు Tharangalu Daily News Paper

# సామాజిక న్యాయం కోసం కెవిపిఎస్ ప్రతిఘటన పోరాటాలు

**-జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి**
**-ఘనంగా 26వ వసంతాల ఆవిర్భావ దినోత్సవం...**



**తరంగాలు న్యూస్ మహబూబాబాద్...**
మహబూబాబాద్ సామాజిక న్యాయం కోసం కెవిపిఎస్ ప్రతిఘటన పోరాటాలు నిర్వహిస్తుందని జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర మహేష్ అన్నారు. శనివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు 29.30.వార్డులలో కెవిపిఎస్ 26వ వసంతాల ఆవిర్భావ సందర్భంగా కెవిపిఎస్ జండాలను.రాయి కంటి సమ్మయ్య వేమూరి సర్వయ్య ఆవిష్కరించారు. మాట్లాడుతూ అంటరానితనం మహా నేరమని గాంధీ ఇచ్చిన స్ఫూర్తితో 1998 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ఆత్మగౌరం..! సమానత్వం..!! కుల నిర్మూలన..!!! లక్ష్యంగా కెవిపిఎస్ ఏర్పడిందన్నారు. కెవిపిఎస్ పోరాటాల ఫలితంగా అనేక హక్కులను సాధించుకున్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి చంద్రబాబు పాలనలో కుల దురహంకారం పేచ్చరేగిపోయిందని గ్రామాలలో దళితులను రచ్చబండల వద్ద కూర్చొని ఇవ్వకుండా తాగటానికి మంచి నీళ్లు ఇవ్వకుండా అడుగడుగునా అవమానాలు గురి చేసిన సంఘటనలు అనేక ఉన్నాయన్నారు. ఆనాటి అసమానతల నుండి పుట్టిందే "పొలికేక" కెవిపిఎస్ అన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, కమిషన్ చైర్మన్, ప్రతి గ్రామంలో స్మశానవాటికలు కావాలని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని, పోరాడి అనేక జీవోలు సాధించుకున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా నేటికీ దళిత మహిళల పైన దాడులు దౌర్జన్యాలు వేధింపులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. అంతేగాక బిజెపి అధికారంలోకి వచ్చినంక దళితుల పైన ఎస్సీ ఎస్టీ బీసీ అట్టడుగు వర్గాల ప్రజల పైనభౌతిక దాడులకు పాల్పడుతుందని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని మార్చి పేదలకు రిజర్వేషన్ సౌకర్యం లేకుండా చేయాలని కుట్ర చేస్తుందన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా మనువాదులు పెట్రేగి పోతున్నారు. మనువాదాన్ని మట్టి పెట్టాలని సామాజిక న్యాయం దక్కాలని కెవిపిఎస్ దేశవ్యాప్తంగా అన్ని దళిత సంఘాలతో కలిసి ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు.. చీపిరి యాకయ్య .వేముల సర్వయ్య. మచ్చ వెంకన్న రాయి కంటి సమ్మయ్య నూనె శ్రీనివాస్ బేతమల్ల విజయ ద్రైద సురేందర్ మట్టి నరేష్. చాగంటి భాగ్యమ్మ వేమూరి సర్వయ్య మాదాసు రాజు శంకర్ సుమలత అయోధ్య స్వరూప గుత్తమ్మ యాగలక్ష్మి చింటూ శ్రావణి సునీత వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు ఆధ్వర్యంలో కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
పెద్దపల్లి జిల్లా కు గడ్డం వెంకటస్వామి(కాక)పేరు పెట్టాలి మాలమహానాడు జాతీయ అధ్యక్షులు డా"పసుల రాంమూర్తి కేంద్ర మాజీ మాజీ మంత్రి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మెంబర్ బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి కార్మికుల పక్షపాతి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి(కాకా)95 వ జయంతి వేడుకలు మాలమహానాడు వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మన్నె కరుణాకర్ ఆధ్వర్యములో పూలమాల వేసి నీవాళ్ళు అర్పించడం జరిగింది.ముఖ్య అతిది గా మాలమహానాడు జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి హాజరు అయి కాకా వెంకటస్వామి సేవలు దేశ వ్యాప్తంగా ఉన్న కార్మికులకు మరియు సింగరేణి కార్మికులకు చిరస్థాయి నిలిచిపోయే విధంగా సేవలు అందించారుఅని అన్నారు. కేంద్ర మాజీ మాజీ మంత్రి వర్యులు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మెంబర్ బడుగు బలహీన వర్గాలకు అందించారు సింగరేణి కార్మికులకు పెన్షన్ సదుపాయాన్ని కలిపించినా ఎకైక నాయకుడు అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం లో కీలక నాయకుడిగా విశిష్టమైన సేవలు అందించిన నాయకుడు కాకా వెంకటస్వామి వారిని కొనియాడారు పెద్దపల్లి జిల్లా కు కాక గడ్డం వెంకటస్వామి పేరు పెట్టాలి అని ప్రభుత్వం ను కోరారు.ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు బన్న క్రిష్ణ జిల్లా కార్యదర్శి కారు శ్రీపాల్,పసుల సృంజయ్ కుమార్,కదారి మధు,చింటూ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని శనివారం పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన దుబ్బ సుక్కమ్మ చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి యొక్క కుటుంబ సభ్యులకి,ఏ జే ఆర్ ఫౌండేషన్ ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వెంకటస్వామి కి నివాళులు అర్పించిన ఇల్లందుల బాబు



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:**
స్వర్గీయ రాజకీయ భీష్ముడు కార్మిక బంధువు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్బండ్ మీద ఏర్పాటుచేసిన కార్యక్రమం లో పాల్గొని వారికి ఘన నివాళులర్పించిన జనగామ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఇల్లందుల బాబు అదే విదంగా వారి కుమారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## తాటి చెట్టు పైనుండి జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**-ఎంజీఎం ఆస్పత్రికి తరలింపు**



**తరంగాలు/ నల్లబెల్లి:**
తాటి చెట్టు ఎక్కి కళ్ళు తీస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడడంతో గీత కార్మికుడికి తీవ్రగాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నల్లబెల్లి మండలం కన్నరావుపేట గ్రామానికి చెందిన తండ రాంబాబు రోజువారి వృత్తిలో భాగంగా తాడిచెట్టు పైకి ఎక్కి కళ్ళు తీస్తున్న క్రమంలో కాలుకున్న గుజి జారడంతో నడుము,తల భాగంలో తీవ్రంగా గాయాలయ్యాయి.గమనించిన తోటి గీత కార్మికులు బాధితుడిని ఓ ప్రైవేట్ వాహనంలో వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.బాధితుడు రాంబాబుకు భార్య ఉమా ఇద్దరు ఆడపిల్లలు దివ్య, ప్రవళిక ఉన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా కార్యవర్గంలో నల్లబెల్లి మండలానికి పెద్దపీట...

**తరంగాలు/ నల్లబెల్లి:**
వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గంలో నల్లబెల్లి మండలం నుంచి చాలామందికి చోటు దక్కిందని నల్లబెల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నీలా వెంకటేశ్వర్లు గుప్తా తెలిపారు.ఈ సందర్భంగా నీలా వెంకటేశ్వర్లు గుప్తా మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా కోశాధికారిగా శ్రగందె శ్రీనివాస్ గుప్తా ప్రధాన భూమిక పోషిస్తుండగా, తాజాగా విస్తరించిన జిల్లా కార్యవర్గంలో అనేక మందిని నల్లబెల్లి మండలం నుంచి తీసుకున్నారు.జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ గా నీల శ్రీధర్ రావు, జిల్లా కార్యదర్శిగా గంగిశెట్టి జీవన్ రావు,అలాగే కార్యవర్గ సభ్యులుగా పురాం.బద్రీనాథ్ దేవా,సుదీర్ బాబు,గంగిశెట్టి శ్రీనివాస్, నీల. శ్రీనివాస్, ఆర్యవైశ్య మహిళా విభాగంలో జిల్లా ఉపాధ్యక్షురాలుగా నల్లబెల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ గందె.శ్రీలత



శ్రీనివాస్ గుప్తా కు జిల్లా కమిటీలో అవకాశం లభించింది.ఆర్యవైశ్య కులాభివృద్ధితో పాటు వివిధ పండుగలు,దైవ మరియు సామాజిక సేవా కార్యక్రమాలలో జిల్లాలో ముందుంటున్న నల్లబెల్లి మండలం నుంచి అనేకమందికి జిల్లా కార్యవర్గంలో సముచిత స్థానం కల్పించిన ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు దుబ్బా.శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు,జిల్లా కోశాధికారి గందె.శ్రీనివాస్ గుప్తా, నల్లబెల్లి మండలం ఆర్యవైశ్య సంఘం తరఫున ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఆదివారం రోజు జరిగే జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పదవులు అలంకరించబోతున్న వారందరికీ పేరుపేరునా ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఆదివారం జరిగే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో నల్లబెల్లి మండలానికి చెందిన ఆర్యవైశ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొనగలరని పిలుపునిచ్చారు.

## కీటక జనిత వ్యాధులను నియంత్రించాలి

**-డాక్టర్ అమర్ సింగ్ నాయక్**

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
కీటక జనిత వ్యాధులను నియంత్రించాలని డాక్టర్ అమర్ సింగ్ నాయక్ అన్నారు.రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అదనపు సంచాలకులు మలేరియా,ఫైలేరియా డాక్టర్ అమర్ సింగ్ నాయక్ వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లాల వైద్యాధికారులు వరంగల్ హనుమకొండ, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డిప్యూటీ డిఎంహెచ్వోలు, కీటకజంత వ్యాధుల నియంత్రణ సిబ్బందితో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదవుతున్న దృష్ట్యా డివిజన్ల వారీగా కీటక జనిత వ్యాధుల నియంత్రణ కు చేపడుతున్న చర్యల గురించి వివరాలు తెలుసుకొని చేపట్టాల్సిన నివారణ చర్యల గురించి వివరించారు. అదేవిధంగా జిల్లాలలోని సంబంధిత శాఖలను సమన్వయం చేసుకొని ఆంటీ లార్వా ఆపరేషన్స్ చేపట్టాలని, డెంగ్యూ కేసు నమోదైన ఇంటి చుట్టుపక్కల 50 ఇండ్లలో పైరిత్రం స్ప్రే చేయాలని,నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, సాయంత్రం వేళ ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.వ్యాధి నమోదు అయిన ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, సిబ్బంది ఇంటింటి జర సర్వే నిర్వహించాలని,వ్యాధి లక్షణాలతో ఉన్న వారి నుండి రక్తనామానాలను సేకరించాలని తెలిపారు.జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి తగు సేవలు అందించాలన్నారు.ప్రతిరోజు సబ్ సెంటర్ల




నుండి అన్ని మెడికల్ ఇన్స్టిట్యూషన్స్ నుండి వ్యాధిగ్రస్తుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.ఎవరైనా తమ విధులను నిర్లక్ష్యం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ కె వెంకటరమణ,డాక్టర్ లలిత దేవి మాట్లాడుతూ**
ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాధులకు గురికాకుండా ఉండాలని తెలిపారు.ఎవరికైనా వ్యాధి లక్షణాలు గనుక ఉన్నట్టయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా రక్త పరీక్షలు చేసుకొని తగు చికిత్సలు చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.ప్రజలు స్వచ్ఛందంగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను శుభ్రతగా ఉంచుకొని పరిశుభ్రమైన నీటిని తాగాలని,నిలువ ఉన్న ఆహారాన్ని భుజించరాదని వేడి ఆహార పదార్థాలను భుజించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య,ఎంటమాలజీ టీం ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ పద్మశ్రీ,డాక్టర్ మదన్ మోహన్,డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ గోపాలరావు,డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మోహన్ సింగ్,డెమో అశోక్ రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్,ఇన్చార్జి ఏ ఎమ్ ఓ శ్రీనివాస్,సబ్ యూనిట్ ఆఫీసర్లు,ఆరోగ్య పర్యవేక్షకులు,ఎంజీఎం ల్యాబ్ సిబ్బంది,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** శనివారం కేసముద్రం మండలంలోని బిజెపి మండల అధ్యక్షుడు పొదిల్లా నరసింహారెడ్డి, ఆధ్వర్యంలో ధన్నసరి అర్పణ పెల్లి కేసముద్రం స్టేషన్ వివిధ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల భూతులలో సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగినది ఈ సందర్భంగా వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా ప్రతి ఒక్కరు నరేంద్ర మోడీ సారధ్యంలో భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులుగా చేరాలని సభ్యత్వ నమోదు జిల్లా ఇన్చార్జ్ గుగులోతు లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్ గా గాంధి వెంకట రెడ్డి ని జిల్లా కన్వీనర్ లక్ష్మణ్ నాయక్ ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి జిల్లా ఉపాధ్యక్షులు మెరిడ్డి సురేందర్ జిల్లా ఉపాధ్యక్షుడు తుంపిల్ల శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి గాంతి వెంకటరెడ్డి భువనగిరి ఉపేందర్ మండల అధికార ప్రతినిధి ఉప్పునూతల రమేష్ సింగం శెట్టి మధుకర్ ఎనమనగండల్లా నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక మహాన్యాస పూర్వక శతాధిక రుద్రాభిషేకము

**-పంచదశ వార్షిక దేవీ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా 3వ రోజు అమ్మ వారి అలంకరణ కాత్యాయని దేవి.**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** ఈ రోజు స్థానిక ఆర్యవైశ్యభవన్ నందు సామాహిక మహాన్యాస పూర్వక శతాధిక రుద్రాభిషేకము నిర్వహించడం జరిగింది . జరిగిన ఈకార్యక్రమం లో 96 రకాల ఓషదీ , పత్రి మరియు రకరకాల పండ్ల రసాలతో, సుగంధ ద్రవ్యాలతో అభిషేకము నిర్వహించడం జరిగింది. సుమారు 100 మంది జంటలు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. శ్రీ మాతా వెల్ఫేర్ అసోసియేషన్ సహకాముతో శ్రీవాసవి మిత్రమండలి ఆధ్వర్యము లో నిర్వహించిన ఈకార్యక్రమంలో సామ ప్రసాద్, తాటికొండ సాగర్, మాలె రవి, వోమ సంతోష్, లెంకలపెల్లి సంతోష్, భోగోజు నాగేశ్వరాచారి, వేణుగోపాలాచారి, భోనగిరి శ్రీకాంత్, సామ ప్రకాష్ , రాపోలు శ్రీనివాస్, శ్రీరాం చంద్రన్, వోలం ప్రభుకిరణ్, శ్రీరాం కిరణ్, తొనుపునూరి భాస్కర్, చిల్లంచర్ల సతీష్, కొత్తపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన అవసరం..

**-టిబి హాస్పిటల్ కౌన్సిలర్ రాపర్తి సురేష్**





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశముల మేరకు హనుమకొండ జిల్లా టీబీ ఆసుపత్రి, రంగంపేట ప్రాథమిక పాటశాలలో ఐసీటీసీ, సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో శనివారం టీబీ హాస్పిటల్ ట్రేనింగ్ డాక్టర్లు కు,ఆశ వర్కర్స్ కు,అంగన్వాడీ టీచర్స్ కు,రంగంపేట ప్రజలకు హెచ్.ఐ.వి,ఎయిడ్స్, ఇంటెన్సిఫైడ్ ఐఇసి లపై అవగాహన,టెస్టింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసీటీసీ,కౌన్సిలర్ రాపర్తి సురేష్, సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ ఇక్బాల్ పాష మాట్లాడుతూ హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది. హెచ్.ఐ.వి,ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకుండా సమాజంలో కలసి మెలసి ఉండాలని,హెచ్ఐవి,ఎయిడ్స్ఏక్ట్ 2017, టీజీ స్యాక్స్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097, ఎ.ఆర్.టి మందుల వాడకం గురించి వివరించారు. అంగన్వాడీ టీచర్స్ ,ఆశ వర్కర్స్ ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల్లో హెచ్ఐవి పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాకేష్ కుమార్ , సంపూర్ణ సురక్ష కేంద్రం ఓ ఆర్ డబ్ల్యు సరితా, రాజేంద్రప్రసాద్ మారి ఎన్జీవో అజమాత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు

**-వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా...**





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** వరంగల్ కలెక్టరేట్ హాలులో మాజీ కేంద్ర మంత్రి,తెలంగాణ ఉద్యమ నేత గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి పెద్దపెల్లి నియోజక నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన వ్యక్తి, బడుగు బహీనవర్గాలకు ఆశ జ్యోతిగా,కార్మిక నాయకుడుగా, గొప్ప పేరున్న వారని అన్నారు.వారు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి ఎంతో కృషి చేశారు.వారి ఆశయ సాధన లో భాగమే తెలంగాణ రాష్ట్ర అవిర్భావం అన్నారు. తెలంగాణ చూసే వరకు తుది శ్వాస విడువనని అనే నినాదం తో అహర్నిశలు కృషి చేశారని అన్నారు.తెలంగాణ ఆవిర్భావం అనంతరం వారు స్వర్గస్తులైనారన్నారు. ప్రపంచంలో ఎవ్వరూ ఎక్కడ పుట్టారో అన్నది కాదు.. సమాజానికి వారు ఏమి చేసారు అన్నదే ముఖ్యం అని, అలాంటి వారు ప్రజల మనసుల్లో సజీవంగా గుర్తించ గలుగుతారని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ. ఓ శ్రీకాంత్, సూపర్ండెంట్ మంజుల, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా...**





**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** డీఎస్సీ ఫలితాల అనంతరం 1:3 నిష్పత్తిలో ఈ నెల 1 నుండి 5వ తేదీ వరకు నిర్వహించిన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక డైట్ కళాశాలలో జరిగిన ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ తీరును కలెక్టర్ శనివారం పరిశీలించి అభ్యర్థులతో నేరుగా మాట్లాడారు.ఇందులో భాగంగా చివరి రోజు శనివారం వరకు మొత్తం 720 అభ్యర్థులకు గాను 640 అభ్యర్థులు హాజరు కాగా,వారి సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేసి, వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థుల ఫామ్స్ వెంటనే ఆన్లైన్ లో సబ్మిట్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# నూకల నరేష్ రెడ్డి పార్థివదేహానికి ఆరూరి నివాళి....



**తరంగాలు ప్రతినిధి /మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయ గూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ నరేష్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**తరంగాలు /వేములపల్లి:** మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన మత్స్యసహకార సంఘం సభ్యుడు నిమ్మల వెంకయ్య అకాలమరణం చెందాడు.శనివారం మత్స్యసహకార సంఘం సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం మృతుని కుటుంబసభ్యులకు సంఘం ఆధ్వర్యంలో 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి సంఘం అధ్యక్షులు పందిరి శ్రీనివాస్, పందిరి రాము,శెట్టిపాలెం అధ్యక్షులు మచ్చ అంజయ్య, ఉపాధ్యక్షులు బంటు వెంకన్న, కార్యదర్శి సారంగి జానయ్య, డైరెక్టర్లు బంటు శ్రీను, పళ్ళ జానికిరాములు, మంగ నాగయ్య,మచ్చ లచ్చయ్య, ఆముదరి సాలయ్య, దుండిగాలా శ్రీను,ముత్తయ్య, సారంగి సైదులు, కటి వెంకటేశం,నక్క వెంకన్న, వనం రామస్వామి,కట్ట వెంకటయ్య, అమూరది శ్రీను, తదితరులు ఉన్నారు.

# దసరా ఉత్సవ పనులను పర్యవేక్షించిన కౌన్సిలర్ రజినీ నవీన్



**తరంగాలు/ పరకాల:** సద్దుల బతుకమ్మ,దసరా పండుగలను పురస్కరించుకొని స్థానిక 13వ వార్డులో బురుజు వద్ద పరిశుభ్రత పనులను స్థానిక కౌన్సిలర్ శనిగరపు రజినీ నవీన్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మున్సిపాలిటీ జావాన్, సిబ్బంది పాల్గొన్నారు

# సోమవారం ప్రజావాణి రద్దు

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా...**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** అక్టోబర్ 7వ తేదీ సోమవారం వరంగల్ కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని,కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన

**-పరకాల సీఐ, మున్సిపల్ కమిషనర్**

**తరంగాలు/ పరకాల** పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ, మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 3 వ రోజు శాకాంబరీ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం పరకాల సీఐ క్రాంతి కుమార్, మున్సిపల్ కమిషనర్ నర్సింహ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్,కంచం రవి, నిఖిల్,సాయి,రాకేష్,రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహొత్సవంలో పాల్గొన్న భాస్కర్ రావు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ నియోజకవర్గంలో దామరచర్ల మండలంలో వీర్లపాలెం గ్రామానికి చెందిన కటికం మల్లారెడ్డి కూతుర్ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహొత్సవాన్ని హౌజింగ్ బోర్డు కాలనీలోని ఎస్పీ కన్వెన్షన్ హాల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్లు లావూరి మేగ్యానాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, యెడవెల్లి శ్రీనివాస రెడ్డి, లలిత హాతీరాం నాయక్, మాజీ వైస్ ఎంపీపీ కటికం సైదులు రెడ్డి, నాయకులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, సోము సైది రెడ్డి, ధీరావత్ పాచ్చు నాయక్, కామేపల్లి అనంత లక్ష్మీ, వింజం శ్రీధర్, కందుల నాగిరెడ్డి, హనిమి రెడ్డి, రాంపాల్ రెడ్డి, రమావత్ వినోద్ నాయక్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ లో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి కార్యకర్తల సమావేశం




-ముఖ్య అతిథిగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఉంద్రాల ఎల్లయ్య పాల్గొన్నారు.

**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**

చెన్నూరులో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి చెన్నూర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ ఎరుకల ప్రజా సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఉంద్రాల ఎల్లయ్య విచ్చేసి వారు మాట్లాడుతూ. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎరుకల కులస్తులకు ప్రతి కుటుంబానికి 10 లక్షల రుణాలు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో ఏకలవ్య కమిటీ హాల్ కోసం ఐదు గుంటల స్థలాన్ని కేటాయించి భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండల కేంద్రంలో ఏకలవ్య విగ్రహాన్ని నిర్మించాలని వారు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎరుకల నాంచారమ్మ జాతరను ప్రభుత్వమే నిర్వహించాలని తెలియజేశారు లేని పక్షంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి పక్షాన మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు తెలియజేశారు పందుల పెంపకదారుల కోసం ప్రభుత్వమే ప్రత్యేక శిక్షణ ఇప్పించి ప్రతి కుటుంబానికి 30 లక్షల రుణాలు ఇప్పించి ఎకరం భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వివిధ శాఖలలో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి లేని పక్షాన తెలంగాణ ఎరుకల ప్రజా సమితి పక్షాన యావత్ ఎరుకల జాతి పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఎరుకల ప్రజా సమితి బలోపేతం కోసం ఎరుకల ప్రజలను ఏకం చేయడం కోసం ఎరుకల జాతి ఉనికి తెలియజేయడం కోసం ఈ నెల 20వ తేదీన మంచిర్యాల జిల్లాలో పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఎరుకల ప్రజలకు ఏకలవ్యుని స్ఫూర్తితో ఎరుకల నాంచారమ్మ ఆశీర్వాదంతో మన హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి మంచిర్యాల జిల్లా నాయకులు జగన్నాధుల మహేష్, జగన్నాధుల, బాబు దుగ్యాల సంతోష్, జగన్నాధుల సంతోష్, జగన్నాధుల నాగులు, జగన్నాధుల ఎల్లయ్య, జగన్నాధుల సమ్మయ్య, ఉండాడి లక్ష్మయ్య, ఉండాడి మదనయ్య, మరియు జిల్లా నాయకులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు స్థల పరిశీలన...





**తరంగాలు/అడవిదేవులపల్లి:** అడవిదేవులపల్లి ఎంపిడివో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వానాకాలం 2024 ధాన్యం కొనుగోలు మండల స్థాయి సన్నాహక సమావేశం ఎంపిడివో ఎండీ మొహాసిన్ బిన్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వరి సన్నరకం,దొడ్డు రకాలకు వేరువేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జీ.సరిత,ఏపీఎం ఎం.శేషయ్య,వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత జీవితాన్ని సమాజసేవలో గడపాలి

-మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులంతా వారి విశ్రాంత జీవితాన్ని సమాజసేవలో గడపాలని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సూచించారు. మిర్యాలగూడ పట్టణంలో విద్యా నగర్ కాలనీకి చెందిన వైద్య, ఆరోగ్య శాఖలో కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్ గా సీహెచ్ఓ పలు ప్రాంతాల్లో సేవలందించిన ఓంకారమ్మ శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఓంకారమ్మ నివాసానికి భాస్కర్ రావు వెళ్లారు. ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, అంగోతు లలిత హాతీరాంనాయక్, దామరచర్ల మాజీ ఎంపీటీసీ సోము సైది రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారానికి తిరుమలగిరి పైలెట్ ప్రాజెక్టు..

-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

సాగర్ మండలంలోని మండల మరియు గ్రామస్థులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డి , నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ గ, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ, ఆడవిదేవులపల్లి, దామరచర్ల మండలాలలో అటవీ పరిసర గిరిజన రైతుల కోసం కూడా పైలెట్ ప్రాజెక్టు తీసుకొని రావాలని మంత్రి ని కోరడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ కూడా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం తెలంగాణలో భూసమస్యల పరిష్కారానికి ఒక కీలకమైన దిశగా మార్గదర్శనమివ్వడమే కాకుండా, ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయాన్ని పెంచే అవకాశం కల్పిస్తుంది.

## ఓయూలో ఘనంగా కాక వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

దివంగత నేత కాక వెంకటస్వామి 95వ జయంతి వేడుకలను ఆల్ మాలా స్టూడెంట్స్ అసోసియేషన్ అంసా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓయూ అంసా అధ్యక్షుడు నామ సైదులు మాట్లాడుతూ, దళిత, బడుగు బలహీన వర్గాల కోసం, స్వరాష్ట్ర తెలంగాణ సాధన కోసం తన జీవితాంతం పాటుపడ్డ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి (కాకా) పాత్రను గుర్తుచేశారు. పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నేత కాకా అని, ఆయన పేరును పెద్దపెల్లి జిల్లాకు పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ వేడుకలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ, “కాక వెంకటస్వామి ప్రజాసేవలో అద్భుత వ్యక్తిత్వం కలిగిన నేత. అతని జీవితపర్యంతం పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడ్డారు. దళిత, బడుగు బలహీన వర్గాలకు ఆయన అండగా నిలిచారు. విద్యార్థులు, యువత ఆయన సేవల నుంచి స్ఫూర్తి పొందాలని” అన్నారు.కాకా వంటి నేతల సేవలు దేశం మొత్తం గుర్తించాలని, వారికి సరైన గుర్తింపు ఇవ్వడం సమాజ బాధ్యత అని” అన్నారు. ఈ సందర్భంగా ఇతర విద్యార్థి నాయకులు, రాజకీయ నాయకులు కూడా కాక వెంకటస్వామి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వలిగొండ నరసింహ, టీఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్, టిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ నాయక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరబోయిన లింగం యాదవ్, విద్యార్థి నాయకులు కరుణాకర్, రమేష్, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న..

-బత్తుల లక్ష్మారెడ్డి




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డ్, ఇందిరమ్మ కాలనీలో జరిగిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “అమ్మవారి దయవల్ల ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు బాగా పండాలని, నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా జీవించాలంటూ” ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలగాని వెంకటేష్ గౌడ్

-దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో అన్నదానం నిర్వహించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడ బోయిన అర్జున్..




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేటలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడ బోయిన అర్జున్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపియన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్ హాజరై పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలగాని వెంకటేష్ మాట్లాడుతూ, “తమ్ముడు బోయిన అర్జున్ అన్న ప్రసాదం చేయడం ఎంతో సంతోషకరం అన్నారు.ఆయన బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ఏ పని చేయమన్నా ఎప్పుడు ముందుంటారు. పదో వార్డులో వినాయక చవితి, నవరాత్రుల ఉత్సవాలలో కూడా ఆయన అన్నదానం చేయడం వల్ల గల్లీ గల్లీకి మంచి కార్యక్రమాలు అందుతున్నాయిని పేర్కొన్నారు. ఆయన తమ ప్రసంగంలో తమ్మడ బోయిన అర్జున్ కి, వారి కుటుంబానికి దేవుడు ఆశీస్సులు అందించాలని, రాబోయే రోజుల్లో వారు మరింత పెద్ద స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే గెలుపు కోసం అర్జున్ నియోజకవర్గం మొత్తం సుడిగాలి పర్యటన చేసి కష్టపడి ప్రచారం నిర్వహించారు. చిన్నతనం నుండే సలుకునూరు ఎంపిటిసిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆశీస్సులతో అర్జున్ మంచి పదవిని అందుకుంటారని, ఆయన కష్టపడే తత్వానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు యాదగిరిగుట్టలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా



నేడు మధ్యాహ్నం 2:30 నిమిషాలకు యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేయనున్నారు. కావున మీ మీ గ్రామాల లబ్ధిదారులకు సమాచారం అందజేసి ఈ కార్యక్రమానికి మీరు హాజరు కాగలరు. మండలాల కాంగ్రెసు పార్టీ నాయకులకు సమాచారం అందచేసినారు.

## మూసి ప్రక్షాళన చేద్దాం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
హైదరాబాద్ నాగోల్ లోని శుభం గార్డెన్స్లో ఏర్పాటు చేసిన మూసి ప్రక్షాళన చేద్దాం అనే కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,రైతులతో కలసి పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని రాక్స్ యూత్ వారు నెలకొల్పిన దుర్గామాత మండపంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.రేణికుంట గ్రామంలో దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.యాదగిరిగుట్ట మండలం మైలార్ గూడెం గ్రామంలో దుర్గామాత ఆలయ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య .

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
తెలంగాణ భవన్ లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొనీ బతుకమ్మ ఆడినారు.వీరితోపాటు పద్మదేవెంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు హర్షం ప్రకటించిన టీజేయూ జిల్లా అధ్యక్షులు షానూర్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్థానిక రహదారి బంగ్లా లొ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం ప్రభుత్వం మానుకోవాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తీర్పు ఇచ్చిన సందర్భంగా వారికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తరుపున ధన్యవాదాలు తెలిపారు .అభిషేక్ ఉపాధ్యాయ్ అనే జర్నలిస్టుపై యూ పి పోలీసులు నమోదు చేసిన కేసును పరిశీలిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేశారు . జర్నలిస్ట్ అనే వ్యక్తికి విమర్శించడం , ప్రశ్నిచడం వారి డ్యూటీ అని అలా విమర్శించినంత మాత్రాన కేసులు పెట్టడం తప్పు అని వారి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి గాని కేసులు పెట్టడం కరెక్ట్ కాదు అని చెప్పి ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న జర్నలిజానికి అండగా నిలిచిన దేశంలోనే అత్యున్నత న్యాయస్థాన న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజా ఫసిఒద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని వెంటనే తీసుకురావాలి.

**-చార్వాక - ఎస్ ఎస్ ఎఫ్ జాతీయ సమన్వయకర్త.**

**తరంగాలు/ పరకాల**
మంత్రాల పేరుతో చేతబడుల పేరుతో భౌతిక దాడులు చేసి హత్యలు జరుగుతున్నాయని వీటిని నిర్మూలించాలంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని తీసుకురావాలని సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ నేషనల్ కోఆర్డినేటర్ చార్వాక అన్నారు.మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియా లలో గురువారం రాత్రి ద్యాగల ముత్తవ్వ(45) కుటుంబం వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆమె మంత్రాలు చేసి చేత బడి చేయడంతోనే తాము తరచూ అనారోగ్యానికి గురవుతున్నామని నమ్మి ఆమె ఇంటికి సమీపంలో ఉంటున్న వారి బంధువులు అనుమానించి, గురువారం రాత్రి ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరూ లేని సమయంలో ఒంటరిగా ఉన్న ఆమెపై దాడిచేసి తీవ్రంగా కొట్టి అనంతరం పెట్రోల్ పోసి



నిప్పంటించారు. కుటుంబ సభ్యులు కాపాడేందుకు ప్రయత్నించగా ఆమె కొడుకు పైన కూడా దాడి చేశారు. ఆమె కొడుకు సంఘటనా స్థలం నుండి స్థానిక పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆమెను ఆసుపత్రికి తరలించే క్రమంలోనే మృతి చెందింది.శాస్త్ర పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న నేటి తరుణంలో ఇప్పటికి మంత్రాలు చేస్తున్నారని చేతబడి చేస్తున్నారని భౌతికంగా దాడులు చేసి హత్యలు చేసే పరిస్థితి సమాజంలో ఉందన్నారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం కల్పించడం ప్రశ్నించే తత్వాన్ని అలవర్చడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. విద్యార్థి దశ నుండే మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందన్నారు. విద్యార్థి దశలోనే ప్రశ్నించే తత్వాన్ని అలవరచడం ద్వారా విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని తీసుకువచ్చి పట్టణాల్లో మరియు గ్రామాల్లో మూఢనమ్మకాల నిర్మూలన సభలు నిర్వహించి శాస్త్రీయ సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్, ఎస్ ఎస్ ఎఫ్ సభ్యులు సుజాత మరియు రాకేష్ పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు వెంటనే తగ్గించాలి

**-సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**







**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను, నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ళ గ్రామంలో 14వ మహాసభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజలు పెరిగిన ధరలతో విలవిలలాడుతుంటే, ప్రధానమంత్రి మోడీ పాలన గాలికి వదిలేసి విదేశీ పర్యటనలు, విద్వేష ప్రసంగాలతో బిజీగా గడుపుతున్నారని విమర్శించారు.అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గిపోయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ రిటైల్ ధరలు తగ్గించడం లేదని, ఆయిల్ కంపెనీలు కోట్ల రూపాయల లాభాలు దండుకునేలాగా కేంద్ర ప్రభుత్వం కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. డీజిల్, పెట్రోల్ ధరల వలన కూరగాయలు, ఆహారధాన్యాలు, ఇతర నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి పండుగ రోజుల్లో కూడా ప్రజలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై బిజెపి భారాలు వేయడం దారుణమని విమర్శించారు. ప్రజా వ్యతిరేక బిజెపి విధానాలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిదని, నిరుద్యోగం, పేదరికం తీవ్రంగా పెరిగిపోతున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకి కట్టబెట్టే విధానాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇది అత్యంత దుర్మార్గమని విమర్శించారు. గ్రామ సమస్యలు రహీంఖాన్ పేట నుండి నర్సాపురం వరకు డబల్ రోడ్డు, కూరెళ్ల నుండి రాఘవపురం మధ్యలో మూసి వాగుపై నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలి. భీమ లింగం కాల్వ మూసి నీళ్ల బదులు గోదావరి నీళ్లు రావాలి. 14వ మహాసభ మర్రిపల్లి మల్లయ్య అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నుకున్నారు, కార్యదర్శిగా తుమ్మలగూడెం యాదయ్య , సహాయ కార్యదర్శిగా జక్కుల రమేష్, కమిటీ సభ్యులు బండ బీరయ్య, అవనగంటి సోమయ్య, నిమ్మల గోటి మల్లయ్య, కన్నబోయిన అంజయ్య, కూరెళ్ళ నాగయ్య, అవనగంటి యాదయ్య, కన్నబోయిన మల్లయ్య, మహిళా సంఘం పొన్నం అండమ్మ ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం,పి ఎన్ ఎం జిల్లా కార్యదర్శి ముత్యాలు, మారుపాక యాదయ్య,ఎన్ మల్లయ్య, భాషా బోయిన ఐలయ్య, మారుపాక సత్తయ్య, వేముల రాజమ్మ, బండ నరసమ్మ, జింకల బిక్షం,బి నరసయ్య, చంద్రయ్య, శివయ్య, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులో ఘనంగా కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు

**-కాక జయంతి వేడుకల్లో పాల్గొన్న చెన్నూరు మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడే రాజేందర్**
**-రక్తదానం చేసిన చెన్నూర్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ బుర్ర కృష్ణ గౌడ్**



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్:**
చెన్నూర్ మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో మాజీ కేంద్ర మంత్రి దివంగత నేత స్వర్గీయ కాకా గడ్డం వెంకట స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాకా చేసినటువంటి ఎన్నో సేవ కార్యక్రమాలు,కార్మికుల పెన్షన్ పథకం, ప్రయివేట్ రంగంలోను పిఎఫ్ పెన్షన్లు అందించిన ఆయన సేవలను స్మరించుకున్నారు.అనంతరం రక్తదాన శిబిరం లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుర్మ రాజమళ్ళగౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు హిమావంత్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ, చెన్నూర్ మండల అధ్యక్షులు బాపగౌడ్, కోటపల్లి మండల అధ్యక్షులు మహేష్ ప్రసాద్ తివారి,చెన్నూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాడి రాజేందర్, జనగామ శ్రీనివాస్,దూనే పోచం,దుర్గం రాజబాపు,సోదరి రాజబాపు, కొఠారి తిరుపతి,జాడి రజినికుమార్,కుమ్మరి కుమార్,బుడే రాజబాపు, ప్రేమ్ చంద్,సమ్మి రెడ్డి,రావుల తిరుపతి,బుర్ర కృష్ణ,గాలిపెల్లి తిరుపతి,పిల్లి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మోషన్ కాలేజీలో బతుకమ్మ వేడుకలు

**-బతుకమ్మ తెలంగాణ జీవన విధానంలో ఒక భాగం**
**-వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మోషన్ జూనియర్ కాలేజీ చైర్మన్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
హన్మకొండ నయీమ్ నగర్ లోని మోషన్ జూనియర్ కాలేజీలో బతుకమ్మ వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగినవి.ఈ సందర్భంగా కాలేజీ చైర్మన్ వడ్లకోండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ లో సంగీతం, సాహిత్యం, ఆటపాటలతో పాటు తెలంగాణ జీవన విధానం ఇమిడి ఉంటుందని అన్నారు. బతుకమ్మలో అనేక రంగు రంగుల పూలు, మనలోని ఐక్యతకు నిదర్శనం అని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విదంగా బతుకమ్మ జానపద సంస్కృతి తెలంగాణలో మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను అంతరించపోకుండా కాపాడవాల్సిన బాధ్యత మన అందరిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, కాలేజీ సిబ్బంది తాళ్లపెల్లి రమేష్ గౌడ్,అరుణ,శిల్ప,మమత,అరుణ్,కొడారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# 77 సంవత్సరాల స్వతంత్ర భారతంలో అభివృద్ధికి నోచుకుని దళితులు

-కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

కెవిపిఎస్ 26వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మహాత్మ జ్యోతిరావు పూలేనగర్ హన్మకొండలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన వార్షికోత్సవ సభ నిర్వహించారు.సౌత్ మండల కార్యదర్శి దూడపాక రాజేందర్ జెండా ఆవిష్కరించి, ప్రారంభించగా అనంతరం జరిగిన సభలో జిల్లా కార్యదర్శి సంపత్ మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా 26వ వార్షికోత్సవ సభలు నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ సభను నిర్వహించడం జరుగుతుందన్నారు.1998 అక్టోబర్ రెండున ఆవిర్భవించిన కెవిపిఎస్ ఆత్మగౌరవం, సమానత్వం,కుల నిర్మూలన లక్ష్యాలుగా దళితుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందని, దళితులను, వెనుకబడిన వర్గాల వారిని భూమికి దూరంగా,చదువుకోనీయకుండా, ఆభరణాలు ధరించకుండా, దేవాలయాల్లోకి ప్రవేశించకుండా, హెూటల్లో రెండు గ్లాసుల పద్ధతి అవలంబిస్తూ ఒక మనిషిని సాటి మనిషి చూపిస్తున్న వివక్షతలకు వ్యతిరేకంగా కెవిపిఎస్ పోరాడి,ఆ వివక్షత రూపాలను వెలికి తీయాలని ఉద్దేశంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ధర్నాలు, రాస్తారకులు, టికెటింగులు, నిరాహార దీక్షలు చేసి చివరకు ప్రభుత్వంచే జస్టిస్ పున్నయ కమిషన్ వేయించి ఈ రాష్ట్రంలో దళితుల పైన 129 రకాల వివక్షతలు జరుగుతున్నాయని,అన్ని రకాల వివక్షతలను అంతమొందించాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది, జస్టిస్ పున్నయా కమిషన్ సిఫారసులను బహిర్గతం చేయాలని,వాటిని వెంటనే అమలు చేయాలని కెవిపిఎస్ పోరాడి సాధించింది,జీవో నెంబర్ 12 కులాంతర వివాహితులకు రెండు లక్షల 50 వేల నగదు ప్రోత్సాహకాలు,జీవో నెంబర్ 32 దళితులకు రెండు ఎకరాల స్మశాన వాటికస్థలం,ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు,జీవో నెంబర్ 342101 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి జీవోలను కెవిపిఎస్ పోరాడి సాధించింది.ఈ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కుల దురంకారపై అనేక విధాలుగా పోరాడి,దోషులను గుర్తించి శిక్షలు పడేలా చేసింది,దళిత మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలను ఖండిస్తూ దోషులకు శిక్షలు పడేలా ప్రభుత్వంతో పోరాడుతుంది,ప్రస్తుత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన మనువాద ఎజెండాను అమలు చేయడం కోసం బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై అనేక విధాలుగా దాడులు చేస్తుంది,సనాతన ధర్మం ముసులో మళ్లీ దళితులను అంటరాని వారిగా ఊరికి దూరంగా విసిరివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది,లౌకికవాద పార్టీ అని చెప్పుకునే తెలంగాణలోని కాంగ్రెస్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా మతోన్మాద విధానాలను సమర్థిస్తూ, దళితులపై జరుగుతున్న దాడులను, వివక్షతలను చూసి చూడనట్లు ఉదాసీనంగా వ్యవహరిస్తుంది, రాజ్యాంగాన్ని రద్దుచేసి, దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, కొన్ని ప్రతిపక్ష పార్టీలు దానికి వత్తాసు పలుకుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఈ ప్రజా వ్యతిరేక, దళిత వ్యతిరేక విధానాలపై పోరాడుతూ,దళితుల హక్కుల రక్షణ కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం కెవిపిఎస్ రాబోవుకాలంలో సమరశీల పోరాటాలు నిర్వహించాలని, అందుకు అడ్మకుండా జిల్లాలోని దళితులు మేధావులు అందరూ పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం అశోక్, జిల్లా నాయకులు చెరుపల్లి కుమార్, శీలం శ్రీను,జన్ను బాబు, కిరణ్, దాసరి నరేష్,రేనుకుంట్ల చందర్, భారతి, స్రవంతి, కోమల, సంపత్,సారయ్య,రజిత, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జాదారుల చేతిలో నుండి కాపాడాలి

-రామ సందీప్ గ్రామ అధ్యక్షులు,గజ్జ చందు ఉపాధ్యక్షులు



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**

వరంగల్ జిల్లా ఖిలా వంగల్ మండల్ జక్కలొద్ది శివారులోని ప్రభుత్వ భూములలో గత రెండు రోజుల నుండి భూ కబ్జాదారుల కనుసైగల్లో అక్రమాలు జరుగుతున్నాయి. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వాన్ని చెప్పుకుంటూ ఎక్కడైతే ప్రభుత్వ భూములు అన్యక్రాంతులకి గురవుతున్నాయో వాటిని వెలికి తీయాలని చూస్తుంది కానీ మన వరంగల్ జిల్లాలో మాత్రం బడా భూకబ్జుదారులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది ప్రజలు అన్నారు కొన్ని సంవత్సరాల నుండి ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ రెండు రోజుల నుండి ఫెన్సింగ్ వెస్తూ ప్రభుత్వ భూమిలో కాంపౌండ్లు కడుతున్నారు ఆ భూముల ప్రక్కన నివసిస్తున్న ప్రజలు ఇది గమనించి జక్కలొదిలో ప్రజలు నాలుగు సంవత్సరాలు నుండి నివాసం ఉంటున్నరు వారు ఇలా ప్రభుత్వ భూమిలో ఎందుకు అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని అడిగినందుకు రాత్రికి రాత్రి కొంతమంది రాజకీయ అండదండలతో ఏకంగా బీహార్ గుండాలను 100 మందికి పైగా దింపి నాలుగు కార్లు ప్రభుత్వ భూములు పెట్టుకొని లారీలలో పహరి గోడలకు సంబంధించిన మెటీరియల్ తీసుకువచ్చి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు వెంటనే స్థానికంగా నివసిస్తున్న గుడిసె వాసులైన ప్రజలు అందరూ కలిసి అడ్డుకొని మీరు ఎవరు ఇలా రాత్రికి రాత్రి నిర్మాణాలు చేపడుతున్నారు అని అడిగితే మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోపోండి మేము ఇలానే నిర్మాణాలు చేస్తామని బెదిరిస్తున్నారు. వెంటనే భూ కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమి కాపాడాలని ప్రైవేట్ వ్యక్తుల నుండి ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించాలని స్థానిక ఎమ్మార్వోని కలవడం జరిగింది.అలాగే వారు నాలుగు సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని నివసిస్తున్నాము మాకు కూడా వారి నుండి ప్రాణాపాయం ఉందని మాకు కూడా రక్షణ కల్పించి తక్షణమే వారి పైన చర్యలు తీసుకోవాలని ఖిలా వరంగల్ ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు వల్ల ఫేక్ సర్వేనెంబర్ ఒక దగ్గర ఉంటే మరొక దగ్గర నిర్మాణాలు జరుగుతున్నాయ్య అని ప్రజలు వాపోతున్నారు స్థానిక ఖిల వరంగల్ ఎమ్మార్వో స్పందించి భూ కబ్జాదారుల




పైన వెంటనే చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జొక్కలోది గ్రామ ప్రజలు,నాయకులు కలకోటి శ్యామ్, చాగంటి ఉపేందర్,ఎండి యాకూబ్ పాషా,బెజ్జల కోటేశ్వర్,మైదం వినోద, శోభ,విజయమ్మ, పోకల సునీత రమణ తదితరులు పాల్గొన్నారు.

# అంధకారంలో చంద్యాతండా

- పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శి
- వీధిలైట్లు లేక చీకటిలో మగ్గుతున్న ప్రజలు
- వీధిలైట్లు పెట్టకుంటే కలెక్టర్ కు పిర్యాదు చేస్తామంటున్నా తండా యువకులు

**తరంగాలు ప్రతినిధి/కురవి:**

మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని చంద్యాతండా(తట్టుపల్లి) గిరిజన గ్రామంలో గత నెలరోజులుగా వీధిలైట్లు లేక గ్రామస్తులు అందాకారంలో మగ్గుతున్నారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, కార్యదర్శి తండాపై నిర్లక్ష్యం చేస్తున్నారని నెలరోజులుగా వీధిలైట్లు పెట్టకపోవడంతో గిరిజన వాసులు నానా అవస్థలు పడుతున్నారు.



తండాలో గిరిజనులు వృద్ధులు,మహిళలు, చిన్నపిల్లలు రాత్రి సమయంలో భయంభయంగా గడుపుతున్నారు.

చీకటిలో నడుస్తున్న క్రమంలో ఎప్పుడు ఏ వైపు నుంచి విషపురుగులు, పాములు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. వీధిలైట్లు పెట్టాలని పంచాయతీ కార్యదర్శిని నిలదీస్తే నేను పెట్టను ఏం చేసుకుంటారో చేసుకోండి. మీ దిక్కున్నకాడ చెప్పుకోండి. లేదా కలెక్టర్ కు,కమీషనర్ కు చెప్పుకున్న బయపడేదిలేదని హుకుమ్ జారీ చేస్తూన్నాడని, పైగా నా గురించి తెలుసా అంటూ భయభ్రాంతులకు గురిచేస్తూన్నాడని తండా వాసులు ఆరోపణలు చేసస్తున్నారు.ఇప్పటికైనా పై అధికారులు స్పందించి తండాలో వీధిలైట్లు అమార్చాలని లేనియెడల కురవి ఎంపిడివో కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని గిరిజనూలు హెచ్చరించారు.

## కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబం

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి సతీమణి అనిత తనయుడు శివమణి.



## పల్లెర్లలో నేరాలపైన అవగాహన కలిపించీన ఎస్సై ఎస్ కృష్ణయ్య




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో గ్రామ సెంటర్ వద్ద ఎస్సై ఎస్ కృష్ణయ్య ప్రజలతో మాట్లాడుతూ డ్రగ్స్ , చైన్ స్నాచింగ్ , సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించారు . దాతల సహకారంతో గల్లీ గల్లీకి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు . అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు . అత్యవసర సమయంలో 100 కి కాల్ చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు , గ్రామ యువకులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## మాజీ ఎంపీ వెంకటస్వామి జయంతి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పరిషత్ కార్యాలయంలో మాజీ ఎంపీ జి వెంకటస్వామి జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ ఎల్మీనేటి లోకేశ్వర్ రెడ్డి,ఏపీఎం పకీరయ్య మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 349వ రోజు అన్నదానం



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఈసీఐఎల్ కాప్రా మున్సిపాలిటీకి చెందిన పైడిపాటి సుబ్బారామ శాస్త్రి ( పెద్ద తాతయ్య )మహాలక్ష్మి పెద్ద అమ్మమ్మ జ్ఞాపకార్థంగా ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం - అంబికా తేజస్విని దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 349వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం-అంబికా తేజస్విని,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు )కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన, జ్యోతి,భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ )ఊరటి రవికుమార్ , యాద రవికుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**తరంగలు /అడవిదేవులపల్లి:** అడవిదేవులపల్లి శ్రీ మహిషాసుర మర్ధిని అన్న పూర్ణదేవి గా భక్తులకు దర్శనమిచ్చారు.అడవిదేవులపల్లి గ్రామంలోని శ్రీ మహిషాసుర మర్ధిని కనకదుర్గమ్మ అమ్మవారు శ్రీదేవి శరన్న వరాత్రులలో భాగంగా శనివారం రోజున శ్రీ అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.ఆలయ అర్చకులు వెల్లటూరి రామ్మోహన్ శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామున నుండి పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి దర్శనార్థం వచ్చేటువంటి భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేసి గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, తులతుగాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగినది.

## హెూం మంత్రి అనిత చేతుల మీదుగా పథకాన్ని అందుకుంటున్న కెప్టెన్ సుష్మా స్వరాజ్

**-రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో న్యూ డైమెన్షన్ విజయం**
**-హెూం మంత్రి చేతుల మీదుగా కప్ అందజేత**
**-క్రీడాకారులను అభినంధించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు**




**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** సి బిఎస్ఈ క్లస్టర్ 7 రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో భువనగిరి న్యూ డైమెన్షన్ పాఠశాల విద్యార్థులు ఘన విజయం సాధించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూని (పాయకరావుపేట ) శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ పాఠశాలలో జరిగిన కబడ్డీ పోటీల్లో భువనగిరి న్యూ డైమెన్షన్ పాఠశాల అండర్ - 14 విద్యార్థులు ద్వితియ స్థానాన్ని గెలుపొందారు. టీం కెప్టెన్ జనగాం సుష్మా స్వరాజ్ దాటర్ ఆఫ్ జనగాం పాండు రాష్ట్ర హెూశాఖ మంత్రి వలుగపూడి అనిత చేతుల మీదుగా కప్, పథకాలను అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో కబడ్డీ ధ్వితీయ స్థాయిలో గెలుపొందడం పట్ల విద్యార్థులను సువాలి ఎస్టేట్ చైర్మెన్ పులిమామిడి సుభాష్ రెడ్డి, డైరెక్టర్ పులిమామిడి సుచిత్రా సుభాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ స్వేతా రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## చైతన్య కళ బృందం ఆధ్వర్యంలో కళాకారుడికి చేయూత...



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామానికి చెందిన కళాకారుడు ఆకులపెల్లి కరుణాకర్ కాలు ఇన్ఫెక్షన్ అయింది.విషయం తెలుసుకున్న చైతన్య కళ బృందం వారు చెన్నారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ మడిపెల్లి రాజమౌళి,మాజీ వార్డ్ మెంబర్ అన్నమనేని రంగారావు సమక్షంలో బాధితుడికి 7వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కందిక సుధాకర్,వాళ్ళందాస్ లక్ష్మణ్, వేల్పుల ప్రవీణ్ కుమార్,జన్ను రవి,నాంపల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి



**మోత్కూరు తరంగాలు** రైతులకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ పార్టీ వెంటనే అమలు చేయాలని కోరుతూ బిజెపి పట్టణ కమిటీ పక్షాన శనివారం ఎమ్మార్వో రాంప్రసాద్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో ప్రతి ఒక్క రైతుకు రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి వివిధ కారణాలతో కొర్రీలు పెడుతూ కేవలం 40 శాతం మంది రైతులకు రుణమాఫీ మాత్రమే చేశారని , అలాగే రైతు భరోసా, వరి ధాన్యానికి బోనస్,పంటల బీమా తదితర వాగ్దానాలు చేసి రైతుల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన తర్వాత రైతులకు ఇచ్చిన వాగ్దానాలు విస్మరించి రైతులను మోసం చేసిందని అన్నారు. ఏ రైతులయితే కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారో ఆ రైతులే చివరికి కాంగ్రెస్ పార్టీని గద్దె దించే సమయం వస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ పున్నారాలోచించుకొని రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో పంట రుణం తీసుకున్న రైతులందరికీ వర్తింపజేయాలని రైతు భరోసా రెండు పంటల డబ్బులు రైతు అకౌంట్లో వెంటనే జమ చేయాలని, దొడ్డు సన్న రకం ధాన్యానికి క్వింటాల్కు 500 రూపాయల బోనస్ రేటు కల్పించి పంటల బీమా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వం ఈ సమస్యలపై స్పందించకపోతే దశలవారీగా బిజెపి పార్టీ పక్షాన ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో బిజెపి జిల్లా నాయకులు గౌరుశ్రీనివాస్, పట్టణ నాయకులు చేకూరి మల్లేష్, ఎడ్ల రాము, అన్నపు సత్యనారాయణ, సజ్జనం మనోహర తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రిమాతగా దర్శనమిచ్చిన భద్రకాళి అమ్మవారు



-అమ్మవారిని దర్శించుకున్న గిరిజా శంకర్ ఐఏఎస్ అన్నపూర్ణ దంపతులు, సీఐఎస్ఎఫ్ డిఐజి అపరాజిత..





ఐఏఎస్ కుటుంబ సభ్యులు

**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :** వరంగల్ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రులు 3వ, రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటల సమయానికి నిత్యాహ్నికం నిర్వర్తించిన అనంతరం దేవాలయ అర్చకులు అమ్మవారిని గాయత్రి మాతగా అలంకరించారు. సాధనలో 3వ, మెట్టు మంత్రదీక్ష తీసుకోవడం,సాధకుని యొక్క జాతకాన్ని పరిశీలించి,ఏ మంత్రం సాధకుడికి బాగా ఉపకరిస్తుందో నాలుగైదు చక్రాలు వేసి, మంత్ర దీక్ష ఇవ్వడం జరుగుతుంది. నగాయత్ర్యా: పరం మంత్రం నమాతః పరదైవతం అని శాస్త్ర వచనం,సమస్త మంత్రముల స్వరూపమే గాయత్రి అమ్మవారిగా సేవింపబడుతున్న జగన్మాత దర్శనం వల్ల మంత్ర సిద్ధి కలుగుతుంది.అనగా మనం చేసే జపం, మనం చదివే చదువు ఒంటబట్టి ఉత్తీర్ణులవడానికి ఉపకరిస్తుంది. శనివారం అమ్మవారికి ఉదయం చంద్రఘంటా క్రమంలో పూజలు నిర్వర్తించడం జరిగింది.అనంతరం అర్చకులు సింహవాహన సేవ జరిపారు. సాయంకాలం మహిషమర్ధిని దుర్గా క్రమంలో ఆరాధించి, గజవాహన సేవ జరిపారు. రాక్షసులతో యుద్ధం చేస్తున్న సందర్భంలో దిక్కులు పిక్కటిల్లెలా జగన్మాత చేసిన ఘంటానాదానికి అసురీ శక్తుల తలలు పగిలి పోయేవి. ఆ ఘంట కదలికలు అర్ధ చంద్రాకారంలో ఉండటం వల్ల ఈమెకు చంద్ర ఘంటా అని పేరు వచ్చింది. చంద్ర ఘంటా క్రమంలోని అమ్మవారిని సేవించడం వలన సాధకుడిని పట్టిపీడిస్తున్న అసురీ శక్తులు దూరమైపోతాయి. మహిషమర్ధిని క్రమంలో ఆరాధిపబడిన అమ్మవారు సాధకుడిలోని దుర్మదములను అణచివేసి, జాడ్యాన్ని తొలగించి సాధన సక్రమంగా కొనసాగేలా చేస్తుందని,ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు.ఈ ఉత్సవానికి హైదరాబాద్ శేరిలింగంపల్లి వాస్తవ్యులు తౌటమ్ భాస్కర్ శిరీష, విశ్వతేజ, నక్షత్ర తదితరులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. పూజానంతరం ఉభయ దాతలకు ఆలయ ఈ.ఓ శేషుభారతి శేష వస్త్రములు బహుకరించి,తీర్థ ప్రసాదాలు ఆందజేశారు.

**-అమ్మవారిని దర్శించుకున్న గిరిజా శంకర్**

గాయత్రిమాతగా దర్శనమిచ్చిన భద్రకాళి అమ్మవారిని గిరిజా శంకర్ ఐఏఎస్ అన్నపూర్ణ దంపతులు, సీఐఎస్ఎఫ్ డిఐజి అపరాజిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజానంతరం వారికి ఈవో శేషు భారతి అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి, ప్రసాదములు అందజేశారు. సాయంకాలం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ,భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంతగానో అలరించాయి.

# అక్రమ ఇసుక,మట్టిమాఫియా ముఠా ఎమ్మెల్యే పేరు వాడుకోవద్దు

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య**



**తరంగాలు /భూపాలపల్లి ప్రతినిధి** ఇసుక ఎర్ర మట్టి అక్రమ దందా చేసే వారు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేరును వాడుకొని చెడ్డపేరు తేవోద్దని..అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య అధికారులను కోరారు. శనివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మండలంలో ఇసుక,మట్టి మాఫియా ముఠాగా ఏర్పడిన కొందరు వ్యక్తులు అధికారులను,ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఎమ్మెల్యే పేరును వాడుకుంటూ ఆయనకు చెడ్డ పేరు తేవడానికి కొందరు వ్యక్తులు కుట్రలు పన్నుతున్నారని దొడ్డి కిష్టయ్య మండిపడ్డారు.అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకొని ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులపై,ప్రజలపై ఉందన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వాగుల సమీపంలోని గ్రామాల ప్రజలు ఇల్లు కట్టుకునేందుకు మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని అధికారులను కోరారని, కానీ ఎమ్మెల్యేకు చెడ్డపేరు తేవాలనే సంకల్పంతో ప్రతిపక్ష నాయకులు కొందరు వ్యక్తులతో ఇసుక మట్టిమాఫియా ముఠాను ఏర్పాటు చేయించి.. రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా ఇసుకను అక్రమంగా బయటకు తరలిస్తూ..సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఈ తతంగాన్నంతా ప్రజలు గమనించాలని, ఇసుక అక్రమ మట్టి రవాణా దారులపై కఠిన చర్యలు తీసుకునేందుకు అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. ఇప్పటికైనా ఇసుక, మట్టిమాఫియా ముఠాపై కన్నేసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేరు చెబుతున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే కు చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరించే ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

# మంజీర రోడ్డు కు మహర్దశ



**శేరిలింగంపల్లి తరంగాలు** పి ఎ సి చైర్మన్ ఆరెక పూడి గాంధీ ప్రత్యేక చొరవతో నాడు రూ. 40 కోట్ల తో మంజీర మంచి నీటి నూతన పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగినది.నేడు 4 కోట్ల 31 లక్షల 50 వేల రూపాయల తో నూతనంగా సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులకు పి ఎ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేసారు.హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మంజీర రోడ్డు లో రూ. 4 కోట్ల 31 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే హాఫీజ్పేట్ ఫ్లై ఓవర్ నుండి మై హెూమ్ జ్యువెల్ వెనుక గేట్ వరకు గల మంజీర రోడ్డులో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు మరియు ర్టీసీ కాలనీ నుండి జాతీయ రహదారి వరకు మురళీధర్అసోసియేషన్ సీసీ రోడ్డు నిర్మాణం పనులకు డీసీ మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్ జగదీశ్వర్ గౌడ్ జి హెచ్ ఎం సి అధికారుల తో కలిసి పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మంజీర రోడ్డు సమస్య కు నేటితో పరిష్కారం లభించింది అని హాఫీజ్పేట్ డివిజన్ అభివృద్ధి కి బాటలు వేస్తూ ఈ రోజు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, నాడు 40 కోట్ల రూపాయల తో మంజీర మంచి నీటి పైప్ లైన్ పునరుద్ధరించడం జరిగినది అని, పాత పైప్ లైన్ వలన లీకేజ్ ల వలన ప్రజలకు ఇబ్బందులు ఏర్పడినయి అని, మంచి నీరు వృథా కావడం వలన పాత పైప్ లైన్ స్థానంలో కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగినది అని, సుమారు 7 కి ల మేర పైప్ లైన్ మార్చడం జరిగినది అని ,పైప్ లైన్ పూర్తయిన తర్వాత ఇప్పుడు ప్రజల సౌకర్యార్థం 4 కోట్ల 31 లక్షల 50 వేల రూపాయల తో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, చుట్టూ పక్కల కాలనీల వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పి ఎ సి చైర్మన్ గాంధీ అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ ఈ రోజు సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరం అని అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పి ఎ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పి ఎ సి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పి ఎ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, హాఫీజ్పేట్ డివిజన్ మరియు శేరిలింగంపల్లినియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పి ఎ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది. పైన పేర్కొన్న సీసీరోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ షాపులు



**పల్లెల్లో 24గంటలు ఎరులై పారుతున్న మద్యం..**

**చోద్యం చూస్తున్న ఎక్సేంజ్ అధికారులు...**



**తరంగాలు/ నల్లబెల్లి**

నల్లబెల్లి మండలంలో బెల్టు దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూ మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పల్లెలు,పట్టణాలనే తేడా లేకుండా 24 గంటలు మధ్య విక్రయాలు జరుపుతున్నారు. మంచినీరు సైతం దొరకని గ్రామాల్లో మద్యం ఏరులైపారుతుంది. ఈతంగమంతా ఎక్సైజ్ అధికారులకు తెలిసినా... అటువైపు కన్నెత్తి కూడా చూడకుండా ఎక్సైజ్ అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజల ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.ఈ దందా ప్రస్తుతం గల్లీకొకటి ఏర్పాటు కావడంతో మద్యం ప్రియులు ఉదయం టీ,కాఫీలకు బదులుగా మద్యంను తాగుతూ ఎక్కడ పడితే అక్కడ పడిపోతూ గాయాలపాలవుతున్నారు. వైన్ షాప్ లలో డబ్బులు వుంటేనే,10 గంటల తరువాత నే విక్రయిస్తారు.కానీ బెల్ట్ షాప్ లలో 24 గంటలు మద్యాన్ని అందుబాటులో ఉంచుతూ రాష్ట్రాన్ని తాగుబోతుల రాజ్యంగా మారుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో బెల్టుదుకాణాలు కొనసాగుతున్నా.. చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. లిక్కర్ డాన్లు కమీషన్లకు బెల్టు షాపుల వారికి మద్యం సరఫరా చేస్తున్నారు. రోజుకు ఎంత అమ్మితే అంత కమీషన్లు అందిస్తుండడంతో బెల్టుషాపుల నిర్వాహకులు ఒకరిని చూసి మరొకరు ఈ దందాను జీవనోపాధిగా చేసుకుంటున్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ దందాను బహిరంగంగా కొనసాగిస్తూ ప్రజలను మత్తులో ముంచుతున్నారు. ఆ మద్యం తాగిన వ్యక్తులు వాటికి బానిసలై తమ ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారు. మండల వ్యాప్తంగా సుమారు 150 నుంచి2 వందల వరకు బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని తెలుస్తుంది. అందులో బాటిళ్లను ఎంఆర్పీ కంటే రూ.50 నుంచి రూ.100 లు ఎక్కువకు విక్రయిస్తు మద్యం ప్రియుల జేబులకు కన్నం పెడుతున్నారు. కొందరు సిబ్బందికి ప్రత్యేకంగా వారం, నెలకు చొప్పున ముడుపులు అందుతుండడంతో ఏదైనా ఫిర్యాదురాగానే బెల్టు షాపుల నిర్వాహకులకు సమాచారం అందించి తనిఖీల విషయాలను చేరవేస్తున్నారు. దీంతో అప్రమత్తం అవుతున్న బెల్టు షాపుల వారు తనిఖీలలో ఏమీ దొరకకుండా జాగ్రత్త పడుతున్నారనే వాదనలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారిస్తేనే ఈ బెల్టుదందాకు అడ్డుకట్ట పడడమే కాకుండా ప్రజల ఆరోగ్యాలకు రక్షణ కల్పించిన వారవుతారనీ గ్రామస్తులు కోరుతున్నారు.





## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో

**-రైతుల ఆవేదన పై నిరాహార దీక్ష**



**కొత్తగూడెం తరంగాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద రైతుల ఆవేదన పై నిరాహార దీక్ష పాల్వంచ మండల బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు దాసరి రమేష్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సేవాలాల్ రైతు సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ బద్రు నాయక్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంగోత్ నగేష్ ఆధ్వర్యంలో సంఘీభావం మద్దతు తెలపడం జరిగింది. ఎలాంటి షరతులు లేకుండా భూమి ఉన్న రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలి. మ్యానువల్ పహాని నక్కల వ్యవస్థ కొనసాగించాలి అరవత ఉన్న రైతులందరికీ పట్టా బుక్కు కల్పించాలి. రైతులందరికీ పంట రుణం అందించాలి. తుమ్మలచెరువు ఎర్రగడ్డ కాల్వా రహదారి నిధులు మంజూరు చేయాలి. పాండురంగాపురం గ్రామం నుండి కేటీపీఎస్ ప్రభావిత ప్రాంతం దత్తత గ్రామమైన పాండురంగపురం కేటీపీఎస్ ప్రభావిత ప్రాంతంలో దత్తగా తీసుకోవాలి బూడిద టెండర్ యాష్ విలేజ్ ట్రైబల్ డెవలప్మెంట్ కమిటీ ద్వార బూడిద ఎస్ టెండర్లు కల్పించాలి. ఉపాధి అవకాశం యువత కల్పించాలి. పామాయిల్ రైతులకు పహాని నకులపై డ్రిప్ అవకాశం కల్పించాలి. వృధాప వితంతు ఒంటరి మహిళలకు దరఖాస్తు చేసిన వెంటనే పింఛన్ మంజూరు చేయాలి. నిరుద్యోగ యువత ఉపాధి కల్పించాలి. హెల్త్ క్యాంప్ నిర్వహించాలి. యాదవులకు అందరికీ గొర్రెల యూనిట్ మంజూరు చేయాలి ఈ కార్యక్రమంలో ఇస్లావత్ లాలు మైనేని వెంకటేశ్వరరావు కోటి తిరుపతయ్య రాజా శ్రీకాంత్ ముత్యాల వెంకటేష్ సాగర్ కత్తుల శ్రీకాంత్ సాయి గడ్డం వెంకట్రావు వీరస్వామి ,దాసరి వెంకన్న ,మధుసూదన్ రెడ్డి ,మార్గం రమేష్ ,మార్గం నరేష్



గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.దీక్షా తదనంతరం జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారి దర్శనం

**ఆమనగల్లు తరంగాలు**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది ఉదయం సుప్రభాతంతో మొదలుకొని అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ మరియు దంపతులచే హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అగ్రనాయకులు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుజ్జం కేశవులు, రాంరెడ్డి, రామ్మోహన్, నర్సింహా, ఆనంద్, అశోక్, శ్రీనివాసులు, కృష్ణయ్య, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## మానవతా దృక్పథంతో వికలాంగుడి కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**



**కుత్బుల్లాపూర్ తరంగాలు**

నియోజకవర్గంలోని సూరారం రాజీవ్ గృహకల్ప లో 34వ బ్లాక్ లో నివాసముండే ఎం. శ్రీకాంత్ అనే వికలాంగుడి యొక్క కుటుంబం చాలా కష్టంలో ఉందని తెలుసుకొని ఒక మానవతా దృక్పథంతో సోషల్ మీడియాలో చూసి ఆ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన "బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్", ఈ సందర్భంగా కార్మిక నాయకుడు రవిసింగ్ మాట్లాడుతూ కార్మికులకే కాకుండా పేద కుటుంబాలకు వికలాంగులకు చేయూతనిచ్చేందుకు నా వంతు నేను కృషి చేస్తానని అలాగే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఇలాంటి పేద కుటుంబాలను ఆదుకోవాలని నా వంతు నేను కృషి చేశానని, అలాగే ప్రతి ఒక్కరు మీ వంతు మీరు కృషి చేసి సహృదయంతో ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**మోత్కూరు తరంగాలు**

బతుకమ్మ సంబరాలలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మోత్కూరులో శనివారం సంబరాలను ప్రిన్సిపాల్ జి ప్రభ జస్టిస్ ప్రారంభించారు విద్యార్థినిలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను తరగతి గదుల నుండి ఉత్సాహంతో వేదిక వద్దకు తీసుకువచ్చారు పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సంతోషంగా సంబరాలను జరుపుకోవడం జరిగింది అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు మాజీ ఎంపీ జి వెంకటస్వామి జన్మదిన వేడుకలను పరిష్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.

ఆదివారం 06, అక్టోబర్ 2024
తరంగాలు
Tharangalu Daily News Paper

# అది నా కెరీర్‌లో మర్చిపోలేనిది..

### రకుల్ ఎమోషనల్ కామెంట్స్



స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ మొన్నటి వరకు టాలీవుడ్ ను ఏలింది. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది రకుల్. అలాగే దాదాపు అందరు స్టార్ హీరోలతో సినిమాలు చేసింది ఈ అమ్మడు.ఇక ఇప్పుడు బాలీవుడ్ లో సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. రకుల్ ప్రీత్ సింగ్ ఎలాంటి సినిమా బ్యాక్ గ్రౌండ్ లేకుండా సినిమా రంగంలోకి అడుగుపెట్టింది. 'గిల్లి' అనే కన్నడ సినిమాతో సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన రకుల్ ప్రీత్ సింగ్ ఆ తర్వాత ఎంతో ఎత్తుకు ఎదిగింది.2014 నుండి, ఆమె దాదాపు ఐదు, ఆరు సంవత్సరాల పాటు తెలుగులో అత్యంత డిమాండ్ ఉన్న హీరోయిన్ గా రాణించింది. తెలుగులో దాదాపు అందరు హీరోలతో జతకట్టింది రకుల్. అదే సమయంలో తమిళంలో కూడా చాలా మంది స్టార్ యాక్టర్స్ తో నటించింది.రకుల్ పలు హిందీ సినిమాల్లో కూడా నటించింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ రెండు హిందీ సినిమాల్లో నటిస్తోంది. కాగా రకుల్ ప్రీత్ సింగ్ ప్రముఖ నిర్మాత, నటుడు జాకీ భగ్నాని ఈ ఏడాది జనవరి నెలలో వివాహం చేసుకున్నారు. రకుల్ పోలికలు కొంచం శ్రీదేవికి దగ్గరగా ఉంటాయి. ఎన్టీఆర్ కథానాయకుడు సినిమాలో శ్రీదేవిగా నటించింది రకుల్. తాజాగా శ్రీదేవి పాత్ర గురించి మాట్లాడుతూ.. నా కెరీర్ లో మర్చిపోలేని అద్భుతమైన వాటిలో ఇది ఒకటి. ఇందులో శ్రీదేవి పాత్రలో నటించటచడం అదృష్టంగా భావిస్తున్నా అని చెప్పుకొచ్చింది. .

# ఎమోషనల్‌గా 'మా నాన్న సూపర్‌హీరో' ట్రైలర్




టాలీవుడ్ నటుడు సుధీర్‌బాబు కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం 'మా నాన్న సూపర్‌హీరో' . ఆర్ణ కథానాయికగా నటిస్తుండగా.. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్నాడు. సాయిచంద్, సాయాజీ షిండే కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను దసరా కానుకగా అక్టోబర్ 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు.ఇక ఈ ట్రైలర్ చూస్తుంటే.. డబ్బు కోసం పుట్టగానే తన కొడుకుని(సుధీర్ బాబు) అమ్ముకుంటాడు సాయి చంద్. జన్మ ఇవ్వలేకపోయిన తన కొడుకుగా పెంచుకుంటాడు షాయాజీ షిండే. అయితే తన కొడుకు కోసం 25 ఏండ్ల తర్వాత వచ్చిన తండ్రి దగ్గరికి సుధీర్ బాబు వెళతాడా లేదా పెంచిన తండ్రి దగ్గరనే ఉండి పోతాడా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. తండ్రి కొడుకుల సెంటిమెంట్‌తో ఈ సినిమా రాబోతుండగా.. సమ్మోహనం వంటి సూపర్ హిట్ తర్వాత మళ్లీ సుధీర్ బాబు ఇలాంటి క్లాస్ స్టోరీతో వస్తుండటంతో మూవీపై మంచి అంచనాలు ఉన్నాయి. రాజు సుందరం, శశాంక్, ఆమని, అన్నీ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాను సీఏఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి వి. సెల్యులాయిడ్స్ పతాకంపై సునీల్ బలుసు నిర్మిస్తున్నారు.




# 'అప్పటి నుంచి నన్ను విమర్శిస్తున్నారు..


### ప్రియమణి షాకింగ్ కామెంట్స్..



తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరంలేని హీరోయిన్ ప్రియమణి. తెలుగు, తమిళంతోపాటు హిందీలోనూ పలు చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్?లోనూ సత్తా చాటుతుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకుంది. తన కెరీర్, పర్సనల్ లైఫ్ గురించి మాట్లాడుతూ.. ముస్తాఫారాజ్ తో వివాహం గురించి.. ఆ తర్వాత తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానంటూ చెప్పుకొచ్చింది. ముస్తాఫారాజ్ తనకు ఎంతో కాలం నుంచి తెలుసునని తెలిపిందిఇద్దరి అభిప్రాయాలు, ఇష్టాయిష్టాలు కలవడంతో పెద్దల అంగీకారంతో వివాహం చేసుకున్నామని.. కానీ 2016లో నిశ్చితార్థమైన నాటి నుంచి తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొంటున్నానని తెలిపింది.వేరే మతానికి చెందిన వ్యక్తిన పెళ్లి చేసుకోవడాన్ని తప్పుబడుతూ పలువురు తనను ట్రోల్ చేశారని, ఇప్పటికీ తన గురించి విమర్శలు చేస్తున్నారని.. కొన్నిసార్లు వాటికి అంతగా ప్రాధాన్యం కూడా ఇవ్వడం లేదని.. కానీ వారి మాటలు బాధించాయని తెలిపింది.కులమతాలకతీతంగా ఎంతో మంది స్టార్స్ పెళ్లి చేసుకున్నారని.. కానీ ఈ విషయంలో తననే ఎక్కువగా ట్రోల్ చేశారని.. రెండు మనసులు కలిసిన తర్వాత ఆర్థికస్థిరత్వం, ప్రాంతం, భాష లాంటి వ్యత్యాసాలు ప్రేమకు ఉండవని తెలిపింది.

# వరుణ్ తేజ్ 'మట్కా' టీజర్ రిలీజ్

మెగా హీరో వరుణ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం మట్కా . పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్ ఈ దేశంలో చలామణి అయ్యే ప్రతి రూపాయిలో 90 పైసలు నూటికి ఒక్కడే సంపాదిస్తున్నాడు. మిగత 10 పైసల కోసం 99 మంది కొట్టుకుంటారు. నాలాంటోళ్లు. నువ్వు ఆ 90 పైసలు సంపాదించేవాడివి. 99 మందిలో ఒక్కడిగా మిగిలిపోకు. నీకు ఆ దమ్ము ఉంది అంటూ డైలాగ్‌తోనే టీజర్ మొదలైంది. ఇక టీజర్ చూస్తుంటే వరుణ్‌తేజ్ 'వాసు' అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. 1958–1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సంఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. ఇప్పటికే సగ భాగానికి పైగా చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.



# దేవర -2 కోసం శివకు సెలవిచ్చా

### ఎన్టీఆర్ ఆసక్తికర విషాయాలు వెల్లడి

కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' మంచి విజయం సాధించి అభిమానుల్లో జోష్ నింపింది. ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. మొదటి భాగం హిట్ కావడంతో రెండో భాగం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తారక్ 'దేవర2' గురించి మాట్లాడారు. 'దేవర' సీక్వెల్ ఎప్పుడొస్తుంది అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. మొదటి భాగం చిత్రీకరణ సమయంలోనే పార్ట్2లో కొన్ని సన్నివేశాలు షూట్ చేశాం. ఫస్ట్ పార్ట్ మంచి విజయం సాధించడంతో మా బాధ్యత మరింత పెరిగింది. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుంది. దీన్ని ప్రేక్షకులకు నచ్చేలా తీయడానికి మేం కొంత సమయం తీసుకోవాలనుకుంటున్నాం. ఇప్పటికే దీనికి సంబంధించిన కథ కూడా సిద్ధమైంది. దానికి మెరుగులు దిద్దాలి. కొరటాల శివ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. అందుకే ఓ నెలన్నర పాటు విశ్రాంతి తీసుకోమని చెప్పా. ఏమీ ఆలోచించకుండా ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేసి రమ్మన్నాను. ఆ హాలీడేస్ నుంచి వచ్చాక దీని పనులు ప్రారంభిస్తాం' అని చెప్పారు. లాస్ ఏంజెలెస్ తనకు మరో హోంటౌన్ అని ఎన్టీఆర్ చెప్పారు. 'ఆర్ఆర్ఆర్' సినిమా తర్వాత ఆ ప్రాంతం తన మనసుకు దగ్గరైందన్నారు. 'దేవర' విడుదల సమయంలో తాను విదేశాల్లో ఉన్నట్లు చెప్పారు. 24 ఏళ్ల సినీ కెరీర్‌లో తన సినిమా రిలీజ్ రోజు ఇంట్లో లేకుండా ఉండడం మొదటిసారి అని తెలిపారు. ఇక ప్రీ సేల్ బుకింగ్స్‌లోనే రికార్డులు సొంతం చేసుకున్న 'దేవర' విడుదల తర్వాత కూడా అదే జోష్ కొనసాగిస్తోంది. ఇప్పటివరకు రూ.405 కోట్లు వసూలు చేసింది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**